స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

వ్యాపారస్థులకు సదవకాశము! త్వరలో వెలువడనున్నది!!
త్రివర్ణ ముఖ చిత్రముతో
వైద్యశిరోమణి, పౌరాణిక సర్వమతజ్యోతిర్గణిత కవితాకళాప్రవీణ
బ్రహ్మశ్రీ బిజుమళ్ల మాధవశర్మ సిద్ధాంతి గారిచే గుణింపబడిన
శ్రీ క్రోధి సం॥ దృగ్గణిత
నూతన కోశిగి పఞ్చాఙ్గమ్ (14"×6 1/4" సైజు)
జాతక-ముహూర్త-వాస్తు-ప్రశ్న- పంచాంగాది అనేక విభాగములకు సంబంధించిన ఎన్నో మహత్తర విశేషాలతో గూడినది.
వివరాలకు: కృష్ణకాంత ప్రచురణలు
1-1-39 లక్ష్మీనారాయణబాగ్, హైదరాబాద్ - 20.

సంపుటి 16 సంచిక 187 * హైదరాబాదు 17—7—1963 బుధవారము * 4 పేజీలు 7 నయాపైసలు

ఇండియాతో సరిహద్దుఘర్షణలకు పాకిస్థాన్ పన్నాగం

అసెంబ్లీ ఆవరణలోనే ప్రతిపక్షాల నిరశనదీక్ష

పశ్చిమబెంగాల్ రాష్ట్రశాసనసభలోని 27మందిచే త్రిదినదీక్ష ఉపక్రమణ

కలకత్తా, జులై 16

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఏర్పడిన ఆహార పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆహార విధానాన్ని ప్రకటించినందుకు నిరసనగా రాష్ట్ర శాసనసభ ఆవరణలోనే 27 మంది ప్రతిపక్ష సభ్యులు-కమ్యూనిస్టులు మినహా మూడు దినాల నిరశన దీక్షకు ఉపక్రమించారు.

శాసనసభ సమావేశంలో నేడు ఆహార విధానంపై కొంత సంక్షోభం జరిగి సమావేశం వాయిదా పడింది; అనంతరం సమావేశం తిరిగి ప్రారంభంకాగానే తక్షణ నిరశన దీక్షను ప్రతిపక్షాల నాయకులు ప్రకటించారు.

ప్రభుత్వ ఆహార విధానంపై చర్చ జరిపించాలని పలువురు ప్రతిపక్షాల వారు తెచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకరు అనుమతించనందున 90 నిమిషాలపాటు సమావేశమందిరములో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెసు వారూ, ప్రతిపక్షాల వారూ పరస్పరం దూషించుకున్నారు. స్పీకరు కొంతసేపు లేనందున డిప్యూటీ స్పీకరుసమావేశానికి అధ్యక్షతవహించినప్పుడాయన విజ్ఞప్తుల్ని సభ్యులు సరకుచేయని వాతావరణంలో సభ అరగంట వాయిదా పడింది.

ఈగందరగోళ ప్రారంభం కాగానే ప్రభుత్వ ఆహార విధానానికి నిరసన తెలుపుతూ కమ్యూనిస్టు సభ్యులందరూ వాకౌట్ జరిపారు. నేటి సభా కార్యక్రమాల్లో వారు పాల్గొనలేదు.

నేడు ప్రారంభమై జులై 18వరకూ సాగే నిరశన దీక్షలో పాల్గొంటున్న ప్రతిపక్షాలు ఇవి: ఫార్వర్డ్ బ్లాకు [11 మంది], రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (5 గురు), ప్రజా సోషలిస్టు పార్టీ (5 గురు), రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ (ఒకరు), స్వతంత్రులు ఒకరు. ఆరోగ్యం సరిగా లేనందున ఇద్దరు ఫార్వర్డు బ్లాకువారు, ఇద్దరు ఆర్. ఎస్. పి. వారు నిరశన దీక్షలో పాల్గొడంలేదు.

స్పీకరు శ్రీ కె. సి. బాసు సభా మందిరములోకి వచ్చిన తరువాత ఈ దినము కార్యక్రమానంతరము ముఖ్యమంత్రినికూడా పిలిపించి ఆహార విధానముపై చర్చకు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కాని ప్రతిపక్షాలవారు అంగీకరించక తక్షణమే చర్చ జరగాలన్నారు. సభవారిపై ఏ పార్టీగాని తమ నిర్ణయాల్ని ఒత్తిడిచేసి రుద్ద చూడడము మంచిదికాదని మధ్యాహ్నము 3 గంటల వరకూ కూడా స్పీకరు ప్రతిపక్షాలవారిని అలా ప్రవర్తించవలదని మందలిస్తూనే ఉన్నారు. తరువాత 20 నిమిషాల సేపు తేనీటికై సభ వాయిదా వేయబడింది. తరువాత సమావేశము ప్రారంభమై అరెంజాలోని మొదటి అంశముకాగానే రేపటికి వాయిదా వేయబడింది. సభ వాయిదా పడిన తరువాత కూడా నిరశనదీక్షాపరులు అసెంబ్లీ ఆవరణలోనే ఉన్నారు. వారు తరువాత విశ్రాంతి మందిరములోకి వెళ్ళి అక్కడే జులై 18వరకూ ఉండిపోదలిచారు.

ముఖ్యమంత్రి ప్రకటన

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు ప్రశ్నోత్తరాల సమయములో భారత ప్రభుత్వ ఆహార విధానములో మార్పువస్తేతప్ప రాష్ట్ర ప్రభుత్వ ఆహార విధానము ఏమీమారబోదనీ ఆహార ధాన్యాలకు ధరల కంట్రోలు విధించే ఆలోచనలేదనీ తెలిపారు. ధరలు పెరిగినప్పటినుండీ అధిక సంఖ్యాకులు రాష్ట్రములోని 11300 చవుక దుకాణాలనుండే ఆహార పదార్థాలు కొంటున్నారనీ గత వారము అలా ఆహార పదార్థాలు పొందినవారు 13 లక్షల మంది ఉన్నారనీ రైతులే అధిక ధరలు అడుగుతున్నారుగాని వర్తకులు ధాన్యము దాచడములేదనీ ముఖ్యమంత్రి తెలిపారు. రైతులనుండే ధాన్యము సేకరించే పథకమేమీలేదనీ అక్రమలాభాల నిరోధచట్టము వర్తకులకు అనువర్తింపజేసేఆలోచనలేదనీ ఆకలి చావులేమీ సంభవించలేదనీ కూడా ఆయన మరికొన్ని ప్రశ్నలకు జవాబులిస్తూ అన్నారు.

1965 అంతర్జాతీయ సహకార సంవత్సరం

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు రష్యా సూచన

మాస్కో, జులై 16

1965 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార దినంగా పరిగణించాలని సమితి కార్యదర్శి ఉథాంట్‌కు రష్యా సూచన ప్రతిపాదించింది. సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి ఈ తడవ ఆయా దేశాల అధిపతులు హాజరు కావాలని కూడా రష్యా ఒక సూచన చేసింది.

సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమికో సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు వ్రాసిన లేఖను సోవియట్ వార్తాసంస్థ టాస్ విడుదల చేసింది.

అందు 1965లో ప్రపంచపు అన్ని దేశాలందు వలస తత్వాన్ని నిర్మూలించాలని అన్నిదేశాలమధ్య వాణిజ్యాన్ని స్వేచ్ఛగా సాధ్యంగా సాగనివ్వాలని ఈ లేఖలో కోరబడినది.

రాష్ట్ర శాసన మండలి సమావేశాలు

హైదరాబాదు, జులై 16

గత ఏప్రిల్ 1వ తేదీన వాయిదా పడిన రాష్ట్ర శాసన మండలి జులై 24వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు సమావేశమౌతుంది. రాష్ట్ర శాసన సభ సమావేశాలు 22న ప్రారంభమౌతాయి.

అస్సాం భూభాగంవద్ద యుద్ధ సమయ నిర్మాణాలు

సైనిక సహాయాన్ని భారత ప్రభుత్వం తమమీదే ప్రయోగిస్తున్నదని దుష్ప్రచారం కావించడానికి ఎత్తువేస్తున్న పరిస్థితి

షిల్లాంగ్, జులై 16

తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వం అస్సాంతోగల తన సరిహద్దుల వెంబడి పథారియా అరణ్య ప్రాంతములో దుమాబరీ గ్రామంవద్ద బంకర్లను నిర్మించడం, లోతైన ట్రెంచీలు త్రవ్వడం మున్నగు యుద్ధసమయ కార్యక్రమాలను ప్రారంభించింది. అస్సాం-తూర్పు పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇటువంటి యుద్ధ సమయ నిర్మాణాలకు పూనుకుంటున్నందుకు అస్సాం ప్రభుత్వం తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వానికి నిరసన తెలిపిందికూడా.

ఇప్పుడు బంకర్లు నిర్మించబడి, ట్రెంచీలు త్రవ్వబడుతున్న దుమాబరీ ప్రాంతము ఐదు గ్రామాలు కలిసిన ప్రాంతము. ఈ ప్రాంతము తమదేనని తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వము క్లెయిం చేస్తున్నది.

చాలా సార్లు తూర్పుపాకిస్తాన్ సాయుధ గస్తీదళాలవారు తమ మామూలు మార్గము ప్రయాణాను కూలముగాలేదని సాకుచెబుతూ దుమాబరీ ప్రాంతము మీదుగా ప్రయాణాలు సాగించి ఉన్నారుకూడా.

ఇంతేకాక వీరు భారత రైతాంగం పొలాల్లో పనులు చేసుకోకుండా అటకాయిస్తూ కాల్పి వేస్తామని బెదిరిస్తున్నారట కూడా.

అంతిమ నిర్ణయము ఒకటి అంగీకరింపబడేవరకూ యీ సరిహద్దుగ్రామాలను యథారీతిగా ఉంచాలని ఇండియా-పాకిస్తాన్‌లు వివిధ స్థాయిలలో జరిపిన సమావేశాలందు ఇది వరకు అంగీకరించి ఉన్నవిషయము ఎల్లరెరిగినదే, ఈ అంగీకారము ప్రకారము ఈ గ్రామాలపై పాలనాధికారం భారత దేశానికే ఇవ్వబడింది. పొలాలు పండించే హక్కు భారత రైతాంగానిది.

పాకిస్తానీసాయుధగస్తీదళాలవారు భారత రైతుల్ని బెదిరించి సరిహద్దు సంఘర్షణలకు బలవంతానైనా దిగలాగాలని చూస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇలాచేసి భారత దేశముతో సరిహద్దు సంఘర్షణలు కల్పించుకొని ఇండియా తనకు లభిస్తున్న సైనిక సహాయాన్ని పాకిస్తాన్ మీద వినియోగిస్తున్నదని ప్రపంచంలో దుష్ప్రచారం సాగించుకోడానికి పాకిస్తాన్ పన్నాగం పన్నుతున్నట్లు భావించబడుతున్నది.

భారత ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ సరిహద్దు నిర్మాణాల విషయం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో గైకొని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కూడా అస్సాం ప్రభుత్వం కోరింది.

సిరాజుద్దీన్ కంపెనీ కేసు: ఒక అధికారి సస్పెన్షన్

మరో నలుగురు అధికారులపై విచారణ సాగుతున్నదట

న్యూఢిల్లీ, జులై 16

అవినీతి నిరోధక ప్రత్యేక పోలీసు విభాగమువారు జరిపిన దర్యాప్తు ఫలితముగా కలకత్తా సంస్థ సిరాజుద్దీన్ కంపెనీ అకౌంట్ల పుస్తకాల్లోని కొన్ని ఖాతాలకు సంబంధించి కేంద్రాధిక శాఖలో అధికారి ఒకరు సస్పెండు చేయబడ్డారు.

ఈ కేసుతో సంబంధమున్నట్లు భావించబడుతున్న మరో నలుగురు అధికారులపైకూడా విచారణ ఇంకా సాగుతున్నది. వారిలో ఇద్దరువాణిజ్య శాఖకు, ఒకరు ఆర్థికశాఖకు, మరొకరు రైల్వేలకు చెందిన అధికారులు.

శ్రీనాగిరెడ్డి డిటెన్షన్: ఛాలెంజి పిటిషన్

భార్య శ్రీమతి లక్ష్మీకాంతమ్మ దరఖాస్తు రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచిచే ఆమోదం

హైదరాబాదు, జులై 16

ఆంధ్రప్రదేశ్ శాసనసభా ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి డిటెన్షన్‌ను ఛాలెంజిచేస్తూ ఆయన భార్య శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దరఖాస్తు దాఖలు చేశారు.

జస్టిస్ పి. బసిరెడ్డి, జస్టిస్ పాన్. ఏ. అయ్యర్‌లతో కూడిన రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ పిటిషన్‌కు ఆమోదించి జులై 24నాటికి వాపసుపంపించాలన్న నిబంధనతో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా రెస్పాండెంట్లకు నోటీసులు జారీచేసింది.

భారత రక్షణ నిబంధనల క్రింద తన భర్త డిటెన్షన్ చట్టవిరుద్ధమూ, అక్రమమూ అని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 491 సెక్షన్ క్రింద దరఖాస్తు పెట్టుకున్నారు.

రాజ్యాంగంలోని 14, 21, 22 నిబంధనలను ఉల్లంఘిస్తూ పార్లమెంటు చేసిన ఏ చట్టమైనా సరే 13వ నిబంధన ప్రకారం చెల్లనేరదు కాబట్టి భారత రక్షణ నిబంధనల ప్రకారం డిటెన్షన్ పద్ధతి చెల్లనేరదని పిటిషనరు తెలుపుకున్నారు.

ఆస్తుల దోపిడి, బాలికల అపహరణ

చిట్టగాంగ్ తదితర ప్రాంతాలలో దుష్టశక్తుల స్వైర విహారం

ఢాక్కా, జులై 16

గత రెండు రోజులలో చిట్టగాంగ్ మరియు పరిసరప్రాంతములందువచ్చిన వరదలలో వేయి మంది జాడ తెలియరావడం లేదని వరద దెబ్బకు తోడు అసాంఘిక శక్తులు ఆస్తుల దోపిడిని మొదలుపెట్టారని తెలుస్తున్నది.

జాడ తెలియకుండా పోయిన యీ వెయ్యిమందిలో బహుశః చాలావరకు సురక్షిత ప్రాంతాలకుచేరి వుండవచ్చునని తలచబడుతున్నది. వరద దెబ్బతిన్న ప్రాంతాలకు లూటీదారులు చాలామంది ఎగబడి ఆస్తిపాస్తులదోచుకొని వెళ్ళుతున్నారట. ఈదుండగులు ఒక్క ఆస్తులను దోచుకొని వెళ్ళడమే కాక ఎదిగిన అమ్మాయిలను ఎత్తుకొని వెళ్ళుతున్నారట. చిన్నపిల్లల అపహరించి డబ్బులాగి విడిచిపెడ్తున్నారట. కొన్ని హత్యలుగూడ ఈ సందర్భంగా జరిగినటుల వార్తలు అందుతున్నవి.

ఫెనిరామ్‌గర్ సబ్ డివిజన్‌లలో వరదనీరు విశాల ప్రాంతాల ముంచివేసింది. గుప్తి నది వరదనీరు కోమిలా పట్టణంలోని పల్లపు ప్రాంతాల జలమయం చేసింది. పొన్నా పట్టణానికి యమునానది వరదలు ప్రమాదాన్ని తెస్తున్నాయి.

చెస్టరుబౌల్స్ రంగూను చేరిక

నేడే ఢిల్లీకి ప్రయాణం

రంగూన్, జులై 16

భారత దేశములో అమెరికా రాయబారిగా నియమింపబడిన చెస్టరు బౌల్స్ నేటి సాయంత్రము బాంకాక్ నుండి అమెరికా వైమానికశాఖ విమానములో ఇక్కడకి వచ్చాడు. ఆయన రేపు ఢిల్లీ వెళ్ళుతాడు.

రేపు ఢిల్లీకి బయలుదేరేముందు బర్మావిద్యార్థి మండలి అధ్యక్షుడు జనరల్ నీవిన్, బర్మా విదేశాంగమంత్రి ఢిఫెన్స్ లను కలుస్తాడు.

చైనా నుండి ఒక నేపాల్ విద్యార్థి బహిష్కరణ

ఖాట్మండు, జులై 16

చైనా నుండి 24 గంటల్లోగా వెళ్ళిపోవలసిందిగా ఆదేశిస్తూ పూర్ణచంద్ర శ్రేష్ఠా అను ఒక నేపాలీ విద్యార్థిని కమ్యూనిస్టు చైనా ప్రభుత్వము నేడు బహిష్కరించింది.

చైనాలోని థాంగ్‌చింగ్ యూనివర్సిటీలో శ్రీ పూర్ణచంద్ర శ్రేష్ఠా సిమెంట్ టెక్నాలజీ చదువుతున్నాడు. కొద్ది దినాల్లో అతనిచదువు పూర్తవుతుంది. నేపాల్ - చైనాల సంబంధాలను, తెరెపేరీతిలో అతడు ప్రవర్తిస్తున్నట్లు చైనా ఆరోపించింది.

జూన్ ఆఖరు వారంలో శ్రేష్ఠాను యూనివర్సిటీలోనే నిర్బంధములో ఉంచారు. జులై 1న పెకింగ్ నుండి 24 గంటల్లో వెళ్ళిపోవాల్సిందిగా ఆదేశించే సమయ మతని నుండి ఒక వాగ్మూలం తీసుకున్నారు. అదే యూనివర్సిటీలో ఉన్నఒక టైనీయునితో (అతడుజపాన్ నుండితిరిగివచ్చాడు

కేంద్ర మంత్రి వర్గంలో ఈ వారంలోగా మార్పులు

కొత్తవారిని చేర్చుకోడానికి ప్రధాని విముఖత: వత్తిడి పెరుగుతున్న వైనం

న్యూఢిల్లీ, జులై 16

కేంద్ర మంత్రివర్గంలోని వివిధ శాఖలలోగల వ్యయపు విభాగాలను ఏకీకృతం చేసే విషయమై ప్రధాన మంత్రి నెహ్రూ తన మంత్రివర్గ సభ్యులను, స్టేట్ మంత్రులను డిప్యూటీ మంత్రులను వేర్వేరుగా గడచిన కొద్దిరోజులలో సమావేశపరచి వారి అభిప్రాయాలను తెలుసుకొన్నారు. వివిధ మంత్రిత్వ శాఖలలో తాను తీసుకరాదలచిన మార్పులను తెలియజేశారు.

ఈ వారంలోగా మంత్రివర్గంలో తీసుకరాదలచిన మార్పులను నెహ్రూ నిర్ణయించగలరని ఇక్కడ ఆశిస్తున్నారు. శనివారంనాడు రాష్ట్రపతి రాధాకృష్ణన్ హైదరాబాదుకు బయలుదేరేముందే ఈ మార్పులకు తుది స్వరూపమిస్తారని ఇక్కడ భావిస్తున్నారు.

గత కొద్దిరోజులలో ప్రధాన మంత్రిని కలుసుకున్న మంత్రివర్గ సభ్యులలో శ్రీయుతులు టి. టి. కృష్ణమాచారి, కె. సి. రెడ్డి, గుల్జారీలాల్ నందా, స్వరణ్ సింగ్, వై. బి. చవాన్, ఎ. కె. సేన్, పలమాయాన్ కబీర్ ఉన్నారు.

శ్రీ ఎస్. కే. డే, రాజబహద్దూర్, వంటి మరికొందరు స్టేట్ మంత్రులు కూడా ప్రధాన మంత్రిని కలుసుకున్నారు.

ప్రధాన మంత్రి తీసుకరాదల్చిన మార్పుల గురించి ఆచితూచి మైన సూచనలేవీ ఇంకా బయటపడలేదు. శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిం, కె.డి. మాలవీయ రాజీనామాల కారణంగా ఏర్పడ్డ ఖాళీలలో ఎవరిని నియమించేది ఇంకా తెలియరాలేదు. అయితే ప్రస్తుత మంత్రివర్గంలో కొత్తవారిని చేర్చుకోరాదన్నది ప్రధాన మంత్రి భావిస్తున్నారు.

ఈ మార్పుల తీసుకరావడానికి ప్రధాన మంత్రి హైదరాబాదులో ఉన్న కారణంగా, స్వప్రయోజనపరులు పెక్కుమంది వివిధ వర్గాలద్వారా ప్రధాన మంత్రిపై వత్తిడి తీవడానికి నిరంతర కృషి చేస్తున్నారట. రాజకీయ, మత, కుల ప్రాతిపదికపై కొంత చేమంది కొత్తవారిని మంత్రివర్గంలో చేర్చుకోవాలని వత్తిడి తెలుస్తున్నారు.

ప్రధాన మంత్రి తాను తీసుకరాదలుచుకున్న మార్పులను మరింత జాప్యంచేయక సత్వరమే ప్రకటించవలసిందిగా కొందరు సీనియరు మంత్రులు నెహ్రూగారికి సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

అణ్వస్త్రరహిత ప్రాంతాలుగా మధ్యధరా, మధ్యప్రాచ్యాలు

ఐక్యరాజ్యసమితికి ప్రెసిడెంట్ నాసర్ ప్రతిపాదించే సూచన

కైరో, జులై 16

మధ్యధరా ప్రాంతాన్ని అణ్వస్త్ర విరహితప్రాంతంగా ఉంచాలని రష్యా ప్రధాని కృశ్చేవ్ కావించిన ఇటీవలి ప్రకటనకు ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, అల్జీరియా ప్రధాని అహ్మద్ బెన్ బెల్లాలు అనుకూల్యం ప్రకటించారని తెలుస్తున్నది.

నాసర్ సెప్టెంబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి హాజరయ్యేందుకయి న్యూయార్కు వెళ్తారని ఆ సందర్భంగా మధ్యధరా మధ్యప్రాచ్యాలను అణ్వస్త్ర విరహిత ప్రాంతంగా తయారుచేసేందుకు తన ప్రతిపాదనల్ని సమితికి నివేదిస్తారనీ కూడా తెలుస్తున్నది.

కాని మధ్య ప్రాచ్యంలో ఈ మధ్య ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇజ్రాయిల్‌ల మధ్య అణ్వస్త్రాల పోటీ ప్రారంభమైనదా అని మధ్య ప్రాచ్య పరిశీలకులు అనుమానిస్తున్నారు. నిన్న కైరో సమీపాన విమాన విధ్వంసక మిసైల్ ప్రయోగవార్త ఈ అనుమానాన్ని పెంచింది.

గత నాలుగు నెలల్లో ఈజిప్టుకు రష్యా జీపులు తేగా, ఇజ్రాయిల్ అమెరికా నుండి హాక్ క్షిపణుల్ని తెప్పించుకోదలుస్తున్నదనీ వదంతులున్నాయి.

నేటి ఈజిప్టు పత్రికలు నిన్నటి జీపణి ప్రయోగ వార్తను ప్రముఖముగా పతాక శీర్షికలతో ప్రకటించాయి. పైగా వచ్చే మంగళవారము ఉపగ్రహ ప్రయోగం కూడా జరుగవచ్చునని కూడా వ్రాశాయి.

బ్రిటిష్ గయానా రాజ్యాంగాన్ని రద్దుచేసే సూచనలేదు

డంకన్ శాన్స్ వెల్లడి

లండన్, జులై 16

బ్రిటిష్ గయానా రాజ్యాంగాన్ని రద్దుచేసే సూచనేమీ ప్రస్తుతం లేదని కామన్ వెల్త్ సంబంధాల కార్యదర్శి డంకన్ శాన్స్ నేడిక్కడ తెలిపారు.

దక్షిణఅమెరికాలోని ఈ కాలనీలో పర్యటించి శాన్స్ నేడిక్కడికి వచ్చారు. "ఒక పరిష్కారము చేసుకునే విషయమై నాకు కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. అయితే వాటిని ఈ క్షణములో నేను చెప్పడం ప్రారంభిస్తే, పరిష్కారానికి వచ్చే అవకాశాలు కూడా తొలగిపోతాయి" అన్నారాయన.

సైబీరియాలో రష్యన్ జెట్ ప్రమాదం

30 మంది ప్రయాణికులతో పాటు చైనాలోని అల్బేనియా రాయబారి సతీమణి మృతి

మాస్కో, జులై 16

పెకింగ్ నుండి మాస్కోకు వస్తున్న ఒక రష్యన్ జెట్ విమానం సైబీరియాలోని ఇర్కుట్స్క్ అనుచోట ప్రమాదానికి గురైనందునఅందుగల 30మంది ప్రయాణీకులూ మరణించారు.

ఈ ప్రమాదం గత శనివారంనాడు సంభవించింది. ఈ ప్రమాద వార్త నేడు మాస్కోలో ప్రువపరుపబడి అధికారికంగా వెల్లడించబడింది.

చనిపోయిన వారిలో పెకింగ్‌లోని అల్బేనియా రాయబారి సతీమణి, ఇద్దరు పిల్లలూ ఉన్నారు; అల్బేనియా రాయబారి మాత్రం విమానంలోలేదు.

ఏరోఫ్లోట్‌కు చెందిన రష్యా టి. యు 104 జెట్ విమానం శనివారము నాడు ఇర్కుట్స్క్‌కు 3 కి.మీ. దూరంలో మంటలు పోయినట్లు ఇర్కుట్స్క్ విమానాశ్రయం కంట్రోల్ టవర్ ప్రతినిధి కూడా తెలిపాడు.

సికింద్రాబాదు, జులై 16

పెకింగ్ మాస్కోల మధ్య టులో, జులై 1 నుండి సీటిలేకుండా నడిచించబడ్డాయి. ఏమైనాగా, నీటికి ఒకరూపాయి రేటు యిచ్చి వస్తున్నారు.

కువైట్‌కు 3600 టన్నుల భారత అరటికాయలఎగుమతి

ఒప్పందంపై ఉభయ దేశాలమధ్య సంతకాలు

బొంబాయి, జులై 16

3600 టన్నుల అరటికాయలను కువైట్‌కు ఎగుమతిచేసే ఒక ఒప్పందంపై కువైట్ ప్రతినిధ్య ప్రతినిధి వర్గం, మహారాష్ట్ర మార్కెటింగ్ సహకార సంఘం సంతకాలు చేసింది.

మహమ్మద్ అల్లాన్ నాయకత్వానగల ఈ ప్రతినిధివర్గం మహారాష్ట్ర, గుజరాత్‌లో వారంరోజుల పాటు పర్యటించి. నేటి ఉదయం ఇక్కడినుండి కువైటుకు విమానంలో బయలుదేరి వెళ్ళారు.

250 టన్నుల అరటికాయలను తీసుకొని మొదట ఆగస్టు సెప్టెంబరు నెలారంభంలో బొంబాయి నుండి కువైటుకు బయలుదేరి వెళ్తుంది. ఆ తర్వాత ప్రతినెలా అంత మొత్తం టన్నులతో రెండు నౌకలు రవాణా కాగలవని తెలుస్తున్నది.

ప్రతి మెట్రిక్ టన్నుకు ఎగుమతి రేటు 625 రూపాయలుంటుంది.

ఒప్పందం ప్రకారం 3,600 టన్నుల అరటికాయలు కువైటుకు రవాణా కానున్నప్పటికీ, పెర్షియా రేవులకు సంవత్సరం నిడుదట మొత్తం 6 వేల టన్నుల మేరకు రవాణా కాగలవని అంచనా వేశారు.

ఈక్వెడార్‌తో దౌత్య సంబంధాల తెగదెంపులు

కోస్టారికా ప్రభుత్వ చర్య

సాన్ జోసే, జులై 16

ఈక్వెడార్‌తో దౌత్య సంబంధాల రద్దు చేసుకుంటున్నట్లు కోస్టారికా ప్రభుత్వం నిన్న ప్రకటించింది, వెనిజుల తిరుగుబాటు జరిగి ఈక్వెడార్ అధ్యక్షుడు జోసే కాస్ట్రో ఆరోపణమీద పదవి భ్రష్టం చేయబడిన మన కోస్టారికా ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని పర్యటన వివరాలు

ఈ నెల 22న నగరానికి రాక

హైదరాబాదు, జులై 16

ప్రధాని శ్రీ నెహ్రూ ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించవచ్చిన సమయములో రూ-85కోట్ల ఖర్చుతో కృష్ణానదిపై నిర్మించనుకల్పించిన శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టుకు రూ. 15 కోట్ల వ్యయముతో గోదావరినదిపై యేర్పాటుచేయ తలచిన పోచంపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు.

శ్రీ నెహ్రూ వారం రోజులపాటు గడుపుటకయి ఈనెల 22న ప్రత్యేక విమానంలో యిక్కడకు వస్తారు. అదేరోజు సాయంత్రం జయనగర్ కాలనీయాయానివర్సిటీ ఆవరణలోని ఆంగ్ల భాషకుచెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్ళుతారు.

మర్నాడు [జులై 23న] ప్రధాని సాలార్‌జంగ్ మ్యూజియం నూతన భవనానికి శంకుస్థాపన చేసి అదేరోజున ఎ. పి. సి. సి. అధ్యక్షుని ఇంటికి మహిళా మహాసభను ప్రారంభిస్తారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఈనెల 24న పశ్చిమ్ రైలులో బయలుదేరి మర్నాడు ఉదయానికి కర్నూలుసేరి కాడులో నల్లమల అడవులలో వున్న శ్రీశైలానికి వెళ్ళుతారు. అదేరోజు ఆయన శ్రీశైలంపాత్రెట్టునిర్మాణానికి శంకుస్థాపనచేసి సాయంత్రం శ్రీశైలం దేవాలయాన్ని సందర్శిస్తారు. ప్రధాని ఆరాధ్య శ్రీశైలంలోనే గడిపి మర్నాడు ఉదయం కర్నూలుకువచ్చి అక్కడ జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారు. అదేరోజునే ఇక్కడికి తిరిగి వస్తారు. శ్రీ నెహ్రూ యీనెల 26న పోచంపాడుకు వెళ్ళుటకయి ఇక్కడి నుంచి డిచ్‌పల్లికి ప్రత్యేక రైలులో బయలుదేరుతారు. ఆయన ఆరోజు ఉదయం పోచంపాడు ప్రాజెక్టు శంకుస్థాపనచేసి అక్కడ జరిగే బహిరంగ సభలో ఉపన్యసిస్తారు ప్రధాని శ్రీ నెహ్రూ ఈనెల 21వతేదిసాయంత్రం 4-30 లకు రాష్ట్రశాసనసభ్యులనుద్దేశించి ఉపన్యసిస్తారు. సాయంత్రం 6 గంటలకు నిజాంకాలేజి ఆవరణలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారాయన. ప్రధాని ఢిల్లీకి తిరిగి వెళ్ళే తేది నిర్ణయం కాలేదు.

ఆమన్‌గల్ బ్లాకులో కమ్యూనిటీ వర్క్‌షాప్

మహబూబ్‌నగరు, జులై 16

గ్రామీణ కళలు, వృత్తి పరిశ్రమలు పెంపొందించేందుకుగాను ఆమన్‌గల్ హెడ్‌క్వార్టర్సులో ఒక గ్రామీణ కమ్యూనిటీ వర్క్‌షాప్ పనిచేస్తున్నది.

వ్యవసాయ దారులకు ఇక్కడనౌకరలో లభ్యమయ్యేందుకు ఇక్కడ వ్యవసాయ పనిముట్లను ఉత్పత్తి చేస్తున్నారు.

ఖాదీబోర్డు, పరిశ్రమలశాఖ ఆర్థిక సహాయంతో ఒక వడంగుల సంఘం, గానుగనంఘం, దంపుడు బియ్యము సంఘం, నూలెగింజల సంఘం, చర్మకారుల సంఘాలు పనిచేస్తున్నాయి.

అంతేకాకుండా, గ్రామీణ కళాకారులకు కమ్మర,వడ్రంగి,చర్మవృత్తిలో శిక్షణ గరపబడుతున్నారు. పాస్‌నగరులో నేత శిక్షణ కూడా ఇవ్వబడుతుంది.

శిక్షణ పొందినకొంతమందికి అప్పులు ఇప్పటికిచ్చినవి. మేలురకం పనిముట్లను సబ్సిడీ పాతికశాతానికి సరఫరా చేస్తున్నారు.

విద్యార్థులు, వెనుకబడిన తరగతుల వారికి ఆర్థిక సహాయం, మంచినీటి సౌకర్యం, విద్యా విషయక కార్యక్రమాలు సమకూర్చబడుతున్నాయి.

కేంద్ర ఆర్థిక మంత్రి నాగార్జునసాగర్ సందర్శన

విజయపురి (నార్త్), జులై 16

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి గార్లతో కలిసి మొన్న ఇక్కడికి వచ్చారు. చీఫ్ ఇంజినీరు శ్రీ జాఫర్ అలీ, సీనియర్ ఇంజినీర్లు తదితర ఉద్యోగులు కేంద్రమంత్రి శ్రీ మొరార్జీ పర్యటనకు ఘనస్వాగతమిచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రి నాగార్జునసాగర్ డాం ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న ప్రాజెక్టుకట్టడపు పనిని తిలకించినారాన్ని వెలిబుచ్చారు. నిన్నఆయన హైదరాబాదుమీదుగా ఢిల్లీకి తిరిగి వెళ్లారు.

ఆంధ్రప్రదేశ్ దుకాణ ఉద్యోగుల సమాఖ్య

జులై 21 న మహాసభ ప్రారంభం

(గోలకొండ పత్రిక విలేఖరి)

వరంగల్లు, జులై 16

ఆంధ్రప్రదేశ్ దుకాణ ఉద్యోగుల సమాఖ్య ప్రత్యేక మహాసభ ఈ నెల 21 వ తేదీన ఇచట జరుగనున్నట్లు సమాఖ్య కార్యదర్శులు శ్రీ పి. వాసుదేవ్, శ్రీ డి. వెంకటేశంపత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

ఈనెల 21 వ తేదీనాడు ఉదయం గుమస్తాసంఘకార్యాలయంపై జండా వందనం జరుగటంతో ఈ కార్యక్రమాలు ప్రారంభమౌతాయి. 10-30 లకు ప్రతినిధుల సమావేశాన్ని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటి మేయర్ శ్రీ జయాచారి ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు నగర మ్యూజియంలగుండా ఊరేగింపుగా శ్రీ దుర్గేశ్వర స్వామివారి దేవాలయానికి వెళ్తారు.

ఇక్కడ జరిగే బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి సమావేశాన్ని ప్రారంభిస్తారు.

శ్రీయుతులు, కె. కిషోర్ దత్త (సమాఖ్య అధ్యక్షులు), పి. వాసుదేవ్ (సమాఖ్య ప్రధాన కార్యదర్శి), డి. వెంకటేశం (సమాఖ్య కార్యదర్శి) పి. ఉమారెడ్డి (పురపాలక సంఘాధ్యక్షులు) పంతం, పాపయ్య (దేవేత నాయకులు) బి. నాగభూషణరావు (ఎం. ఎల్. ఎ) బి. మహేందర శాస్త్రి (సమాఖ్య ఉపాధ్యక్షులు), డా॥ టి. యస్. మూర్తి (జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు), ఆరెల్లి నర్సయ్య, టి. పద్మాచారి [సమాఖ్య కోశాధిపతి] కె. రామయ్య, [ఉన్ని కార్మిక సంఘ అధ్యక్షులు] మొదలగువారు ఉపన్యసిస్తారు.

శ్రీ అరుసం కొమురయ్య ఆహ్వాన సంఘ అధ్యక్షుల స్వాగత ప్రసంగము అభివందనలు జరుగుతాయి.

ఈ మహాసభకు ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి దాదాపు 100 మంది ప్రతినిధులు హాజరౌతారని ఆశిస్తున్నారు.

నెర్వోటాల్

నరముల బలహీనతకునూ, రక్తపోటుకునూ రామబాణము అనుభవయుక్తముగా చేయబడినది.

3 ఔన్సుల సీసా రు. 5-75

పోస్టేజి రు. 1-75

శియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2

శోభకృత్ సం॥ ఆషాఢ బ॥ పంచమి ఉ 10-51 కృత్తిక ఉ 6-32 రోహిణి తె 4-50 రా వ 9-24 మొ: 10-58 వరకు (శాలివాహన శకము : 26-4-1885) 17-7-1963 బుధ వారము

" దేవ దిగ్గంధవహులును బావకుండు నశ్వి వితృ శతానందులు నందు వెలుఁగుచుంద్ర హృన్మయ పవనక్ర మోత్క్రమ ములనొందు నద్దైవతంబుల యోగివరుఁడు."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

17 జులై 1963

బుధ వారము

అఖిల భారత కార్మిక మహాసభ

—(o)—

భారత ప్రభుత్వము ఆధ్వర్యమున కేంద్రకార్మిక శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నంద అధ్యక్షతన జరిగిన అఖిల భారత కార్మిక మహాసభ సంతృప్తికరమైన ఫలితాలను సాధించినదని చెప్పవచ్చును. కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖమంత్రి అధ్యక్షతన జరిగిన యీసమావేశాన్ని త్రైపాక్షిక మహాసభయని పేర్కొనవలెను; యీ సమావేశమునందు ప్రభుత్వ ప్రతినిధులతో పాటు వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు గూడ పాల్గొనినారు. నేటి అత్యవసర పరిస్థితిలో త్రైపాక్షిక ప్రాతిపదిక మీద అఖిల భారత కార్మిక మహాసభ జరుగడము చాల ప్రయోజనకరమైన సంఘటన. కార్మికుల పక్షాన వివిధ వర్గాలకు చెందినవారు, భిన్న భిన్న దృక్పథములు కలిగిన వారు ప్రతినిధులుగా పాల్గొనుట జరిగినది. మన దేశ రాజకీయ, ఆర్థికవ్యవస్థవలెనే కార్మిక రంగము గూడ "మిశ్ర" స్వరూపము కలిగినట్టిది; అందు చేత అన్నివర్గాల కార్మికులకు ప్రాతినిధ్యము కలిగించుట ద్వారా కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ అఖిలభారత కార్మికమహాసభను ఫలప్రదమొనర్చినదని, విశాల దృష్టితో వివేకముగా ప్రవర్తించినదని మా అభిప్రాయము.

నిర్ణీత కార్యక్రమము ప్రకారము రెండు రోజులలో జరుగవలసిన పనిని అఖిల భారత కార్మికమహాసభ ఒక రోజులోనే ముగించివేసినది; గడచిన సంవత్సరము నవంబరునెలలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరువాత త్రైపాక్షిక ప్రతినిధులు ఆమోదించిన "పారిశ్రామిక సంధి తీర్మానము" (ఇండస్ట్రియల్ ట్రూస్ తీర్మానము) సక్రమముగా అమలుజరుగునట్లు చూచుట కొరకు ఒక సంఘమును నియమించుటకు కార్మికశాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాకు అఖిల భారత కార్మిక మహాసభ అధికార మిచ్చినది. అత్యవసరపరిస్థితి ప్రకటించబడిన మొదటి రోజులలో పారిశ్రామిక సంధి తీర్మానము సక్రమముగా అమలు జరిగినదని, పారిశ్రామికరంగములో సంపూర్ణమైన శాంతి నెలకొనినదని, ఉత్పత్తి అధికమయినదని అఖిల భారత కార్మిక మహాసభ అభిప్రాయపడినది. అంతేగాక అత్యవసర పరిస్థితి ప్రారంభ దినాలలో రక్షణ నిధి కార్యక్రమాలయందు, ఉత్పత్తి రంగమున భారత కార్మిక వర్గము అత్యంత ఉదాత్తముగా వ్యవహరించినందుకు అఖిల భారత కార్మిక మహాసభ ప్రశంసలను ప్రకటించినది. స్వయముగా వ్యక్తిగతవిరాళాలను యిచ్చుటతో పాటు సెలవు దినాల యందు అదనముగా పనిచేసి ఆర్జించిన వేతనాలను సాముదాయకముగ భారత కార్మికులు రక్షణ నిధి కొరకు సమర్పించినారు. నిజానికి యీ నాడు అరువది కోట్ల వరకు పోగయిన రక్షణనిధిలో కార్మికులు మొదలయిన సామాన్య భారతప్రజలదే యెక్కువ పాలని చెప్పవలెను.

అయితే యిటీవల తిరిగి పారిశ్రామిక శాంతికి భంగముకలుగుచున్న సూచనలు కనుపించుచున్నవి; కార్మికులకు-యజమానులకు మధ్య వివాదాలు తలయెత్తెడి పరిస్థితులు యేర్పడుచున్నవి. ఒకవైపున కమ్యూనిస్టువైపు దురాక్రమణకు వ్యతిరేకముగా భారీయెత్తున చురుకుగా రక్షణకార్యక్రమాలు చేపట్టబడుతున్నప్పుడు మరొకవైపున కార్మిక వివాదాలు తలయెత్తడము, పారిశ్రామిక శాంతికి భంగము కలుగడము, తద్వారా ఉత్పత్తి పడిపోవడము దేశ భద్రతకు చాల ప్రమాదకరమని చెప్పక తప్పదు. పన్నులు అధికమై, ధరలు పెరిగి జీవన వ్యయము భరించరానిదిగా పరిణమించినపుడుకార్మికులు 'పారిశ్రామిక శాంతి సంధి తీర్మానము'నకు కట్టుబడవలసిన అవసరములేదని, కార్మికులు సమ్మెలు చేయకతప్పదని శ్రీ డాంగేగారు అఖిల భారత కార్మిక మహాసభలో అన్నారు. కమ్యూనిస్టు నాయకుడు డాంగే గారి యీవాదము చాల తీవ్రమైనది; మన జాతీయ భద్రతకు, శ్రేయస్సుకు విఘాతము కలిగించునట్టిది. తమ తీవ్రవాదము అగ్గరహిత మైనదని. బాధ్యతారహిత మైనదని శ్రీ డాంగే గుర్తించుట మంచిది.

ధరల పెరుగుదలను గురించి, జీవన వ్యయ భారాన్ని గురించి ప్రభుత్వము గూడ ఆందోళన పడుతున్నది. అఖిల భారత కార్మిక మహాసభకు అధ్యక్షత వహించిన కేంద్ర కార్మికమంత్రి శ్రీ నందా స్వయముగా మహాసభలో ధరల పెరుగుదల సమస్యను ప్రస్తావించినారు. అత్యవసర పరిస్థితి ప్రకటన తరువాత బియ్యము, పంచదార వంటి ఆహార సరుకుల ధరలు మూడున్నర శాతము పెరిగినవని శ్రీ నందా తెలిపినారు స్వచ్ఛందముగా, అధికలాభాల ఆపేక్షను వదలిపెట్టి ధరలను స్థిరీకరించవలెనని, అధిక ధరలను అరికట్టవలెనని యజమానులను, పారిశ్రామికులను శ్రీ నందా హెచ్చరించినారు. యజమానులు వస్తకులు, పారిశ్రామికులు స్వయముగా ధరలను అరికట్టక పోయినచో ప్రభుత్వము తీవ్రచర్యలను తీసుకొనగలదని కేంద్ర కార్మిక మంత్రి స్పష్టము చేయుట జరిగినది. సహకార విక్రయశాలలు తదితరమైన చర్యల ద్వారా ధరలను అరికట్టుటకు ప్రభుత్వము గట్టిగా ప్రయత్నించుచున్నది. అందువలన ధరల పేరు చెప్పి కామరేకులు కార్మిక వివాదాలను రెచ్చగొట్టుటకు ప్రయత్నించుట యెంత మాత్రమును సహించవలసిన విషయము కాదు.

దక్షిణాఫ్రికా జాతి వివక్ష విధానాలు

భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 16

దక్షిణాఫ్రికా జాతి వివక్ష విధానాలను ఖండిస్తూ ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను గురించీ, భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించీ భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చేసిన ఒక ప్రకటనలో యీ వివరాలున్నాయి.

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి వివక్ష విధానాలకు వ్యతిరేకంగా భారత ప్రజలు సుమారు అర్ధ శతాబ్దంగా పోరాటం జరుపుతున్నారు. ఇండియా స్వతంత్ర దేశం కావడానికి పూర్వమే, యీ శతాబ్ది ఆరంభంలో మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా జాతి వెలి విధానాలను ప్రతిఘటించడానికి అహింసా పోరాటం సలిపారు. ఐక్యరాజ్య సమితి ఏర్పడడానికి పూర్వమే జాతి, కుల, మత భేదాలతో ప్రమేయము లేకుండా సర్వ మానవులూ సమానమేననీ, స్త్రీ, పురుషులకు సమాన హక్కులుండాలనీ మహాత్మా గాంధీ ఎలుగెత్తి చాటారు. పాశ్చాత్య దేశాలు మానవ హక్కులలో విశ్వాసాన్ని పునఃప్రతిష్ఠాపించడానికి మహాత్మాగాంధీ అహింసాయుతమైన ప్రజా ఉద్యమాన్ని నడిపారు,

ఐక్యరాజ్య సమితి ఏర్పడినప్పటి నుంచీ దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష విధానాలను గురించి భారతప్రభుత్వం ఆ సమితి సమావేశాలలో ప్రస్తావిస్తూనే వుంది. ఐక్యరాజ్య సమితి తీర్మానాలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం వ్యతిరేకిస్తూనే వచ్చింది, 1952 లో ఐక్యరాజ్య సమితి 7వ సర్వసభ్య సమావేశంలో భారతదేశం మరో 12సభ్యత్వ దేశాలతో కలిసి యీ విషయాన్ని చర్చకు తీసుకు వచ్చింది. దక్షిణాఫ్రికా జాతి వివక్ష విధానాలను వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం 1946-62 సంవత్సరాల మధ్య మొత్తం 26 తీర్మానాలను ఆమోదించింది. భద్రతా సమితి కూడా 1960 ఏప్రిల్ లో యీ అంశముపై ఒక తీర్మానం చేసింది. కాని దక్షిణాఫ్రికా ప్రభుత్వం యీ తీర్మానాలను లెక్కచేయకుండా మొండివైఖరి ననుసరిస్తూవచ్చింది. ఐక్యరాజ్య సమితి ప్రణాళికను మానవ హక్కుల ప్రకటనలో నిర్దేశించబడిన సూత్రాలనూ ఉల్లంఘిస్తూ వచ్చింది.

దక్షిణాఫ్రికా మొండివైఖరిపట్ల విరసన తెలుపుతూ భారతదేశంతో సహా ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం గల 34 దేశాలు 1962లో జరిగిన సమితి 17వ సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి: హెచ్చు మెజారిటీతో యీ తీర్మానం (1761xvii) ఆమోదించబడింది. దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతి వివక్ష విధానాలను అనుసరిస్తున్నందున ఆ దేశంపై దౌత్యసంబంధమైన, ఆర్థిక సంబంధమైన ఆంక్షలు విధించాలని సమితిలో సభ్యత్వంగల దేశాలను ఈ తీర్మానంలో కోరారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై యిట్టి ఆంక్షలు విధించిన దేశాలలో మొదటిది ఇండియా.

దక్షిణాఫ్రికా యూనియన్‌లో భారత హైకమీషనరును 1946లో స్వదేశానికి పిలిపించారు, ఆ పదవిని రద్దు చేశారు. దౌత్యకార్యాలయాన్ని కూడా 1954లో మూసివేశారు. 1954 నుంచీ ఇండియా, దక్షిణాఫ్రికాలమధ్య దౌత్య సంబంధాలే లేవు.

ఈ తీర్మానం (1761 x vii) లో కోరిన ప్రకారం, దక్షిణాఫ్రికా పతాకగల నౌకలను భారత రేవులకు రావివ్వవద్దని భారత ప్రభుత్వం తన అధికారులకు ఉత్తర్వులిచ్చింది,

భారత నౌకలు కూడా దక్షిణాఫ్రికా రేవుల వద్ద ఆగవు, భారత నౌకలు దక్షిణాఫ్రికా రేవుల పరిసరాలకే పోకూడదని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు, ఇందుకై భారతప్రభుత్వం ప్రత్యేక శాసనాలు చేయవలసిన అవసరం లేదు.

1946వ సంవత్సరం నుంచి ఇండియా, దక్షిణాఫ్రికాలమధ్య వ్యాపారం నిషేధించబడింది. దక్షిణాఫ్రికా పాలనకింద వున్న వాయవ్య ఆఫ్రికా ప్రాంతానికి కూడా 1953 నుంచీ యీ వ్యాపార నిషేధపుటుత్తర్వు విస్తృతం చేయబడింది. మానవ కారుణ్యతావాదం దృష్ట్యా, ఉత్తరాలూ, పత్రికలూ, అందుల గ్రంథాలనూ, ముస్లిం భక్తులకు అజ్మీరులోని దర్గా సంఘం పంపే మధుర ద్రవ్యాలనూ సాధారణ, మత ప్రధానమైన లాంఛనాలను పంపడానికి మాత్రమే అనుమతిస్తున్నారు.

ఇండియా, దక్షిణాఫ్రికాల మధ్య విమాన రాకపోకలు లేవు. అంతర్జాతీయ ఒప్పందాల కింద దక్షిణాఫ్రికాలో రిజిస్టరయిన విమానాలు భారత ఆకాశమార్గం గుండా ప్రయాణం చేయవచ్చును. కాని యీ సౌకర్యం కూడా నిరాకరించాలన్న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం తీర్మానం మేరకు, దక్షిణాఫ్రికాలో రిజిస్టరయిన విమానాలు భారత విమానాశ్రయాలలో ఆగడానికి కానీ, భారత ఆకాశమార్గంలో ప్రయాణం చేయడానికిగానీ అనుమతి యివ్వబోమని భారత ప్రభుత్వం అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థకు తెలియ జేసింది.

ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం తీర్మానాన్ని (1761 xvii) భారత ప్రభుత్వం పూర్తిగా అమలు జరిపింది. ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వంగల దేశాలు నిజానికి ప్రపంచ దేశాలన్నీ కూడా దక్షిణాఫ్రికా ప్రభుత్వం తాను అనుసరిస్తున్న క్రూరమైన, నిర్దాక్షిణ్యమైన జాతి వివక్ష విధానాలకు స్వస్తిచెప్పేటట్లు తమ శక్తివంచన లేకుండా కృషిచేయగలవని భారత ప్రభుత్వం ఆశిస్తోంది.

ఇనుపరాయి ధర తగ్గింపునకు తిరుస్కృతి

బిహార్‌లోని కొన్ని గనులనుండి ఖనిజం రవాణాబందు

చయిబాసా, జులై 16

గత శుక్రవారం నుండి వాగన్లలో ఇనుపరాయిని నిల్వకు గనుల యజమానులు నిరాకరించినందున సింగ్‌భూమ్ జిల్లాలోని జారాజమ్‌డా ఒన్ స్పాని గనుల నుండి ఇనుపరాయి రవాణా స్థంభించిపోయింది.

మొత్తందేశంలో ఇనుప ఖనిజం వ్యాపారాన్ని స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ నిర్వహిస్తున్నది. ఈ కార్పొరేషన్ ఇనుపరాయి ధరలో కోత కోయడంవల్ల ధరను యథా ప్రకారం పునరిద్ధారించాలని రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మేరకు రాయాలిటీ కార్పొరేషన్ డబ్బు చెల్లించాలని ఇనుపరాయి యజమానులు కోరారు.

మంత్రి ఆలపాటికి నగర కలపవర్తక సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 16

హైద్రాబాదుకలపవర్తకసంఘప్రతినిధివర్గము జులై 14నాడుమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యను కలుసుకొని సిటీ మున్సిపాలిటీలు వసూలు చేస్తున్న విపరీతమయిన ట్రాన్సిట్ ఫీసుగురించి కలపవర్తకులకు కలుగుతున్న ఇబ్బందులగురించి వివరించారు.

ఇట్టి ట్రాన్సిట్ ఫీసును ఆపివేయడానికి కలపవర్తకులు ప్రభుత్వమును కోరారు. మంత్రి కలపవర్తకులకు ట్రాన్సిట్ ఫీసువల్లకలుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వము ఆలోచించి తగినసౌకర్యాలు కలిగించడానికి ప్రయత్నము చేయగలదని చెప్పారు.

హైద్రాబాద్ కలపవర్తక సంఘము పక్షమున ట్రాన్సిట్ ఫీసు సందర్భమున ఒకనివేదికను మంత్రికి సమర్పించనైనది.

దక్షిణరైల్వే స్టేషన్ మాస్టర్ల సదస్సు

విజయవాడలో జులై 20నాడు

విజయవాడ, జులై 16

దక్షిణరైల్వే మజ్దూర్ సంఘము ఆధ్వర్యాన జులై 20వ తేదీ నాడు దక్షిణరైల్వే స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల సదస్సువిజయవాడలో జరుగుతుంది. శ్రీ పీటర్ అల్వారెస్ ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు.

మాంఘీర్ జిల్లాలో గంగానది కోత

26 మైళ్ళ గట్టులో మూడు చోట్ల గండి

ఖగారియా, జులై 16

మాంఘీర్ జిల్లా ఖగారియా సబ్‌డివిజన్‌లో 26 మైళ్ళ పొడవుగల గోగిరానారాయణపూర్ గట్టును గంగానది కోస్తున్నది. పెక్కు ప్రాంతాలలో ఈగట్టు కొట్టుకుపోయింది. అదేగాకమరియు లాగార్ లమధ్య మూడుచోట్ల ఈ కట్ట తెగినది.

గోగిరి ప్రజాటు బ్లాక్‌లలో 40వేల ఎకరాల వ్యవసాయ భూములకు ఈ గట్టు రక్షణ ఇస్తున్నది. గత వారము ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజినీరు కోతకు గురి అయిన ప్రాంతాన్ని దర్శించి కొన్ని రక్షణ చర్యలు తీసుకోవడానికి ఉత్తర్వులు ఇచ్చాడు.

సింహళం పైఇండియా దండయాత్ర జరిపే ప్రమాదమున్నదట

సింహళ పార్లమెంటు సభ్యుని విషప్రచారం

కొలంబో, జులై 16

భారతదేశం సింహళంపై దండయాత్ర జరిపే ప్రమాదం ఉందని సింహళ పార్లమెంటులోని ఇండిపెండెంట్ సభ్యుడు ఆర్. జి. సేనానాయక్ ఆరోపించారు.

సేనానాయక్ అను ఈ సభ్యుడు ఇంతకుపూర్వం రెండుసార్లు మంత్రి పదవి నిర్వహించాడు. యు. ఎన్. పి. మంత్రివర్గంలో బండార నాయకే మంత్రివర్గంలోనూ ఉండినాడు.

వచ్చే పన్నెండు నెలలు ప్రమాదకరమైనవని సేనానాయక్ అన్నాడు.

నేటి స్థానిక పత్రికలలో ఆయన చేసిన ఉపన్యాసం ప్రచురితమైనది.

పంచశీల, గాంధీతత్వం ఉన్నప్పటికీ, అమెరికా నుండి యుద్ధనౌకలు, ఫిరంగులు, ఆయుధాలు పొందడం ద్వారా "సామ్రాజ్యవాద దేశంగా" తయారు కావడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదనీ ఆయన అన్నారు. చైనా మీదకాకుండా మొదట సింహళంపైనే దాడి జరపాలన్నది భారతదేశపు ప్రధాన లక్ష్యమని తాను భావిస్తున్నానని సేనానాయక్ ఆరోపించారు.

సింహళంలో బ్రిటిష్ స్థావరాలను రద్దుచేయడం "శుద్ధ అవివేకమైన" పని అని ఆయన వర్ణించారు. తద్వారా దేశం రక్షణ శక్తిని కోల్పోయిందనీ, విదేశీ దండయాత్రకు తావిస్తున్నదని ఆయన అన్నారు.

సింహళ దేశానికి ఇటా బయటా ఇండియావల్ల ముప్పు కలిగేప్రమాదం ఉందనీ సేనానాయక్ చెప్పారు.

సింహళంపై ఇండియాదండయాత్ర జరిపిన రోజున తమిళులు సింహళానికి వ్యతిరేకం అవుతారనీ, ఈ దేశం "భారతసామ్రాజ్యదేశం" క్రింద కాలనీగా అవుతుందనీ సేనానాయకే వాకుచ్చాడు.

గూడూరు పంచాయతీ సమితి ఎన్నికల వ్యవహారం

సమితి సభ్యుని రిట్ పై హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, జులై 16

నెల్లూరుజిల్లా, గూడూరు పంచాయతీ సమితిసభ్యుడు శ్రీ వి. రంగరాజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖల్ చేసిన రిట్ పిటిషన్ ను హైకోర్టు డివిజనల్ బెంచి న్యాయమూర్తులు శ్రీయుతులు పి. సత్యనారాయణరాజు, కె. వెంకటేశం నిన్న పరిశీలించి స్టే ఉత్తర్వులను జారీ చేశారు. గూడూరు పంచాయతీ సమితికి చెందని ముగ్గురు రాష్ట్ర శాసనమండలి సభ్యులను, యిద్దరు అసెంబ్లీ సభ్యులను యీనెల 20న సమితికి జరుగనున్న ఎన్నికలలో పాల్గొనుటకు అనుమతిస్తూ రాష్ట్రప్రభుత్వము యిచ్చిన ఉత్తర్వులను పిటిషనర్ తన రిట్ లో ప్రశ్నించారు గూడూరు సమితిలో ఎం. ఎల్. సి. లకు, ఎం. ఎల్. ఏ. లకు సభ్యత్వం కల్పించుటకయి ప్రభుత్వం జారీచేసినఉత్తర్వులు ఆరవ షెడ్యూలుకు విరుద్ధమయినవని పిటిషనర్ పేర్కొంటూ యీ చర్యలు అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలో పిటిషనర్‌ను పడించుటకయి ఉద్దేశించబడ్డాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఎ. ఎస్. ఎస్.

ఐక్య అరబ్ రిపబ్లిక్-భారతదేశాల మధ్య సహకారం

శాస్త్రీయ రంగంలో సాధన

కైరో, జులై 16

భారత శాస్త్రీయ సమితి అధ్యక్షులు డాక్టర్ జాకిర్ హుసేన్ మరియు ఐక్య అరబ్ రిపబ్లిక్ శాస్త్రీయ పరిశోధనాశాఖ మంత్రి ఉభయ దేశాలమధ్య శాస్త్రీయ రంగంలో సహకారానికై చర్చల ప్రారంభించారు.

సమగ్ర ప్రణాళికకు పథకాలు చేయడం మరియు వీరి సంప్రదింపులు ప్రధానంగా కేంద్రీకరింపబడినాయి. రెండు దేశాలమధ్య శాస్త్రీయ సమాచారాన్ని పంపుకొనడంగూర్చి గూడా వీరు చర్చించారు. భారత ప్రతినిధి వర్గం ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో రెండు వారాల పర్యటనకై వచ్చింది.

సూపర్ సానిక్ విమానాల తయారీలో ఐక్య అరబ్ రిపబ్లికుకు భారతీయ నిపుణులు తోడ్పడుతున్నారు.

జడ్‌చర్ల ఆర్ట్స్ కళాశాల

పి. యు. సి.తరగతులు 22 వ తేదీ నుండి ప్రారంభం

జడ్‌చర్ల, జులై 16

ఈ నెల 22వ తేదీ నుండి జడ్‌చర్ల ఆర్ట్సుకళాశాలలోపి.యు.సితరగతులు ప్రారంభం కాగలవని తెలుస్తున్నది. ఈ సంవత్సరం నుండి కళాశాలను ప్రారంభించేందుకుగాను శ్రీ బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షతన గల ఈ కళాశాల సంఘం ఏర్పాట్లన్నీ పూర్తిచేసినట్లు తెలియ వచ్చింది. ప్రస్తుత విద్యాసంవత్సరం పి. యు. సి. తో కళాశాల ప్రారంభం కాగలదనీ, 60మందివరకు విద్యార్థులకు ప్రవేశానుమతి కల్పించడానికి అవకాశమున్నదనీ, 30 దరఖాస్తులు ఈవరకే వచ్చాయనీ అధ్యక్షవర్గాలద్వారా తెలుస్తున్నది. కళాశాల సంఘం విద్యార్థులకోసం హాస్టల్ ఏర్పాటు చేశారు.

నిర్బంధ పొదుపు పథకం

రు. 500 లోపు జీతంగల ఉద్యోగులను మినహాయించాలి

హైద్రాబాదు, జులై 16

అఖిల భారత ఇంజినీరింగ్ ఉద్యోగుల సంఘం, (మూడవ క్లాసు హైద్రాబాదుశాఖ) ఆరవ వార్షిక సమావేశం సంఘ అధ్యక్షుడు శ్రీ జయపాల్ అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

500 రూపాయల నెలసరి ఆదాయంకన్న తక్కువగల ఉద్యోగులను నిర్బంధ పొదుపు పథకం నుండి మినహాయించాలని శ్రీ జయపాల్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

1963వ సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని సమావేశము ఎన్నుకున్నది.

శ్రీయుతులు జయపాల్ [అధ్యక్షుడు], వెంకటరెడ్డి, ఆశీర్వాదం (ఉపాధ్యక్షులు), వై.వి. రమణ(కార్యదర్శి), వి. వెంకటేశ్వరరావు (ఆర్గనైజింగ్ కార్యదర్శి), డి. లక్ష్యయ్య (కోశాధికారి).

ఉగాండాప్రభుత్వంలోని ఆసియన్ ఉద్యోగులు

మూకుమ్మడిగా 13 వందల మంది రాజీనామా

కైరో, జులై 16

తూర్పు ఆఫ్రికా కామన్ సర్వీస్ సంస్థలోపనిచేస్తున్న పదమూడువందల మంది ఆసియన్‌లు తమ ఉద్యోగాలకు రాజీనామా ఇచ్చారు. ఉగాండా ప్రభుత్వం తమ సివిల్ సర్వెంట్లకు ఓవర్‌సీస్ సెలవు సౌకర్యం మరియు గృహనివాసతిని ఉపసంహరించడమే వీరంతా మూకుమ్మడిగా రాజీనామా ఇవ్వడానికి కారణం.

ఉగాండాలో ఇప్పుడు పి అండ్ టి సర్వీస్‌లో చాలామంది ఆసియన్‌లు రాజీనామా పెట్టారు. తూర్పుఆఫ్రికా రైల్వేలోను రేవుల పాలన వ్యవస్థల్లో కస్టమ్స్‌శాఖలోను ఉన్న ఆసియన్‌లు గూడా మూకుమ్మడిగా వైదొలగుతున్నారు. ఈ రాజీనామాలన్నీ ఆరు నెలల తర్వాత అమలులోకి వస్తాయి.

ఇండియా-పాకిస్తాన్ల విభేదాలు

పరిష్కారానికై యు ఎస్. ఇవ్వనున్న తోడ్పాటు

న్యూయార్కు, జులై 16

సంప్రదింపుల జరుపడంలో నిపుణుడగు బ్యాంకర్ జాన్ జె. మెక్లాయ్‌ను ఇండియా పాకిస్తాన్ మధ్యగల విభేదాల పరిష్కారానికై తోడ్పడుటకు యునైటెడ్ స్టేట్సు పక్ష సంసిద్ధతను వ్యక్తంచేసిందని న్యూయార్కు మాగజైన్ నేడు ప్రచురించింది.

ఈతను ఇండియా-పాకిస్తాన్ ప్రభుత్వాలు కోరే పక్షంలో కాశ్మీరు వివాదాన్ని రాజీని సాధించడానికి గూడా పూనుకుంటాడు.

మెసర్స్ కల్కూర్యనారా
స్టాక్ గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, జులై 16
(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100కిలోగ్రాములు)

పాలాకులు బియ్యం	54-00 57-00
గుజ్జులు	58-00 60-00
19 నెంబర్లు	53-00 57-00
దొడ్డు బియ్యం	49-00 51-00
జనంగి	50-00 52-00
నానకరాములు	56-00 59-00
బంగారుతీగెలు	67-00 69-00
గొట్టబియ్యం	44-00 48-00
24 నెంబర్లు	67-00 69-00
ఎస్.కె.కె. బియ్యం	66 00 68-00
కొత్తసాంబర్లు	63-00 74-00
పాతసాంబర్లు	68-00 77-00
తుసుమబియ్యం	59-00 60-00
వచ్చున్నలు	82-00 87-50
తట్టి తొన్నలు	81-00 87-00
తెల్ల తొన్నలు	41-00 49-00
పసుపు	140-00 145-00
కందులు పెద్దవి	66-00 68-30
కందులు చిన్నవి	50-00 60-00
మిరుములు	55-00 66-00
పెసలు	43-00 47-50
పెసలు	38-00 44-75
ఉలవలు	30-50 31-50
తెల్లం	90-00 95-00
మిరపకాయలు	220-00 295-00
చింతపండు	40-00 65-00
పుల్లి గడ్డ	20-00 26-50
యెల్లి గడ్డ	80-00 95-00
తెల్ల నువ్వులు	90-00 100-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	45-00 48-00
ఇలాతిపల్కు పెద్దది	104-00 107-00
ఇలాతిపల్కు సం॥కి	70-00 82-00
బన్సీగోధుమలు	50-00 65-00
శర్బతిగోధుమలు	50-00 56-00
కందిపప్పు పెద్దది	86-00 89-00
కందిపప్పు చిన్నది	78-00 81-00
సెనగపప్పు	55-00 57-00
మినుపపప్పు	94-00 95-00
పెసరపప్పు	58-00 62-00
పల్కు నూనె 10కిలో	18-00
కల్నిపిండి	26-00 23-06
ప్రతి గింజలు	36-00 38-00



హైదరాబాద్-ఎ

గురువారం జులై 18

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6.45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 సంగీత శిక్షణ, 7-30 లలితసంగీతం: ఎస్, చిత్తరంజన్, 7-45 ద్వారం వెంకట స్వామి నాయుడు: వయోలిన్, 8-00 ఆం-వా, 8-15 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి కిలే) 12-10 పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 సీపారిక: వాద్యచిత్రం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బివలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 చహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 హైదరాబాద్ బివలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి కిలే, 8-30 ఢిల్లీ నుండి కిలే, 8-40 విరాసు సంగీతం, 8-45 సితార్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం: "మేవార్ పతన్" (తెలుగు) 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వేణువు, వీణ: నిలయ విద్యార్థులు, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 గానామృతం, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వేణువు వీణ: నిలయ విద్యార్థులు, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామ స్థుల కార్యక్రమము, 7-30 పుస్తక సమీక్ష 7-45 హైదరాబాదు ఎ వలె, 9-15 ఇండియా - చైనా భూతం, 9-25 విరామసంగీతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: దీక్షితదాస్, కృతులు 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగం 7-30 చల్లపల్లి కృష్ణమూర్తి, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 వెలిది సుబ్బారావు: వేణువు, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్ర గానము, 11-40 మాధ్యమికపాఠశాలలకు, 12-10 భారత దేశం: చైనా భూతం, రూపకము, 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి కిలే), 1-00 వెలిది సుబ్బారావు: వేణువు, 1-30 ఫిల్మ్ సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము, (హైదరాబాద్ నుండి కిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి కిలే), 8-30 ఢిల్లీ నుండి కిలే, 8-40 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఇండియా - చైనా భూతం, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం "మేవార్ పతన్" 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి జనగణమన.

రష్యా నుండి సైనిక, విమాన సామగ్రి

కొనుగోలుకు భారత ప్రతినిధివర్గ ప్రయాణం

న్యూఢిల్లీ, జులై 16

ఎస్. భూతలింగం నాయకత్వంలో 11 మంది సభ్యులుగలరక్షణమంత్రిత్వ ప్రతినిధివర్గం నేటి ఉదయంమాస్కోకు బయలుదేరింది. అన్నట భారత సైనిక మరియు విమాన దళానికి అవసరమగు సామాగ్రిని ఖరీదు చేయడానికి ఈ ప్రతినిధివర్గం సంప్రదింపుల జరుపుతుంది. ఈ ప్రతినిధివర్గం మాస్కోలో సంప్రదింపులపూర్తి చేసుకొని ప్రాగ్‌కు వెళ్ళనుంది.

బ్రిటన్, యునైటెడ్ స్టేట్సులనుండి కొనే సైనిక సామగ్రి వంటిదే రష్యా నుండి కొనడానికి తాముప్రయత్నించమని వేరేసామాగ్రి కొంటామని సోవియట్ యూనియన్ నుండి పైటర్ విమానాలు, రవాణా విమానాలు హెలికాప్టర్లు పర్వత ప్రాంతములందు వాడే తుపాకులు. ఆయుధాల ఖరీదు చేయగలమని శ్రీ భూతలింగం పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఈ ప్రతినిధి వర్గంలో భూతలింగముతోపాటు విదేశాంగ వ్యవహారాల సంయుక్త కార్యదర్శి ఎస్.జి. శాల్, రక్షణ మంత్రాంగ సంయుక్త కార్యదర్శి డి.డి. సాఠా ఎయిర్ కమోడోర్ హెచ్.మూల్గాల్‌కర్, మేజరుజనరల్ ఆర్.ఎన్. జాట్రా మరో ఆరుగురు సైనిక వైమానికదళ అధికారులు ఉన్నారు. ఈ ప్రతినిధివర్గం మూడు వారాలు మాస్కో, ప్రాగ్‌లలో సంప్రదింపుల జరుపుతుంది.

దుకాణాల చట్టం సంయుక్త శాసనం

వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశ పెట్టాలని విజ్ఞప్తి

(గోలకొండ పత్రిక విలేఖరి)

వరంగల్లు, జులై 16

ఆంధ్రప్రదేశ్ అవతరించి 8సంవత్సరాలు గడుస్తున్నా ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలలో వేరువేరుగావు ట్నున్న దుకాణముల చట్టాలను విలీనపరచి సంయుక్త శాసనం చేయక దుకాణోద్యోగులకు సమగ్రచట్ట సౌకర్యములు కల్పించకపోవటాన్ని విమర్శిస్తూ ఈ నెల 22 వ తేదీనుండి ప్రారంభమయ్యే శాసనసభలో సైనా ఈ శాసనాన్ని ప్రవేశపెట్టి దుకాణోద్యోగులకు తగు రక్షణ కల్పించాలని రాష్ట్ర కార్మిక శాఖా మాత్యులు శ్రీ బి. వి. గురుమూర్తికి విజ్ఞప్తి చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ దుకాణ ఉద్యోగుల సమాన్య కార్యదర్శులు శ్రీయుతులు పి. వాసుదేవ్ డి. వెంకటేశం ఇక్కడొక పత్రికా ప్రకటన చేశారు.

పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వారింకా ఇలా అన్నారు:

"ఆంధ్ర ప్రదేశ్ అవతరించిన తరువాత రాష్ట్ర కార్మిక శాఖ శ్రీయుతులు వి. బి. రాజు, దామోదరం సంజీవయ్య గారల చేతులు మారినదనీ, ఈ మంత్రులిద్దరి హయాంలో ప్రభుత్వావద్దకు సమాన్య పథకాన్ని యెలా విజ్ఞప్తులు, రాయబారాలు వెళ్లగా అందరూ సమగ్ర శాసనం చేస్తామని మాట ఇచ్చారే కాని ఎవరూ ఆ మాటను నిలుపుకోలేకపోయారు; ఆ తర్వాత కార్మిక శాఖ శ్రీనూకలరామచంద్రారెడ్డిగారికి మారటం వారికాలములో శాసనంగా రూపొందటానికి ప్రాథమిక చర్యలు జరిగి చిత్తుబిల్లు తయారుకావటం ప్రజాభిప్రాయ సేకరణ, ప్రాథమిక సమావేశాలు కూడా జరిగి చిత్తుబిల్లులోని ఈ క్రింది అంశాలపట్ల సమాఖ్య తన వ్యతిరేకతను కూడా వెల్లడించినది.

గ్రాజ్యుటిబిలు రిటైర్మెంట్ కంపెన్సేషన్ 15 రోజులకు అని వుంది. దీనిని మార్చి సంవత్సరము ఒక్కంటికి (యజమానులు తీసివేసినా లేక గుమస్తా వెళ్ళిపోయినా) ఒక్కనెల గ్రాట్యుటి ఇవ్వాలని సూచించియున్నాము.

పండుగ సెలవుల్లో యజమానులు దుకాణాలు తెరచుకోవచ్చునని వుంది ఇందువల్ల గుమాస్తాలనుయజమానులు పనులలోకి తీసుకొనే అవకాశాలు వున్నాయి కాబట్టి పండుగ నాడు దుకాణములను పూర్తిగా మూసివేసే వుంచాలని కోరియున్నాము.

12 గంటలు పని గంటలుగా రూపొందించబడి దీనిని 8 గంటలకు పరిమితం చేయాలని కోరియున్నాము.

ఈలాగే ఇంకా కొన్ని సూచనలు కూడా చేయటం జరిగింది. వీటన్నింటిని ప్రస్తుత కార్మిక శాఖామాత్యులు శ్రీ బి. వి. గురుమూర్తిగారు పరిశీలించి సమగ్ర "షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్" చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌కు రూపొందించి రేపటి అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి ఆదర్శవంతుడౌతారని ఆశిస్తున్నామన్నారు.

వేసవి అసెంబ్లీ సమావేశాలకు ముందు కూడా శ్రీ బి. వి. గురుమూర్తిగారిని, ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచార్య గారలను కూడా కలసి సమగ్రశాసనావసరాన్ని గూర్చి గుర్తుకు చెప్పగా వారు కూడా ప్రారంభం కానున్న శాసన సభలో బిల్లుప్రవేశపెట్టి ఆమోదింపచేస్తామని హామీ కూడా ఇచ్చియున్నారు. ప్రారంభం కానున్న శాసన సభా సమావేశాలలో యిట్టి సమగ్ర శాసనం బిల్లును ప్రవేశపెడ్తారని, ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో ఒకేరీతి చట్టం అమలుపరచుటకు తగిన నిబంధనలు నియమిస్తారని ఆశిస్తున్నామన్నారు.

సామూహిక ప్రచార సాధనాలు

బహుళార్థసాధక కేంద్రం ఏర్పాటుకు ఫోర్డు ఫౌండేషన్ బృందం సిఫార్సు

న్యూఢిల్లీ, జులై 16

భారతదేశంలో సామూహిక ప్రచార సాధనాల వినియోగంలో ఉన్నతశిక్షణ గరిపేందుకు బహుళార్థ సాధక కేంద్రాన్నొకదానిని ఏర్పాటు చేయాలని ఫోర్డు ఫౌండేషన్ బృందం సిఫార్సుచేసింది. యీ సంవత్సరారంభములో ఈ బృందము భారతదేశంలో పర్యటన జరిపింది.

ఈ బృందము సమర్పించిన నివేదిక ఇటీవల విడుదలయింది. అందులో యింకా యీ వివరాలున్నాయి:

జాతీయ, ఆర్థిక, సాంఘికాభివృద్ధి కృషికి మద్దతుగా సామూహిక ప్రచార సాధనాలను వినియోగించుకోవడంలో ఈ కేంద్రం సలహాలిస్తుంది. సిబ్బందికి శిక్షణ సౌకర్యాలు కల్పిస్తుంది. ప్రచార రీతులలో పరిశోధనలు జరిపి, సామూహిక, ప్రచార సాధనాల అభివృద్ధికి దోహదంచేస్తుంది.

సామూహిక ప్రచార శిక్షణకేంద్ర పథకాన్ని రూపొందించడంలో కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వ శాఖకు సహాయపడేందుకు ఈ ప్రసిద్ధుల బృందం ఆహ్వానించబడింది.

స్వయంపాలనాధికారంగల ప్రభుత్వ సంస్థగా ఈ కేంద్రం పనిచేస్తుంది. ప్రణాళికాసంఘం, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలూ, యితర స్వయంపాలనాధికారంగల సంస్థలూ, ప్రచార రంగంలో కృషి చేస్తున్న ప్రైవేటు సంస్థలు - వీటితో సన్నిహిత సంబంధాలేర్పరుచుకుని ఈ కేంద్రం పనిచేస్తుంది.

ప్రచారరంగంలో శిక్షణ సౌకర్యాలను, పరిశోధనా సౌకర్యాలను పెంపొందించేందుకు తగు నాయకులను ఈ కేంద్రం తర్ఫీదు చేస్తుంది.

వ్యవసాయం, ఆరోగ్యం, విద్య- ఈ మొదలైన రంగాలలో సాగుతున్న అభివృద్ధికృషికి మద్దతుగా ప్రచార సాధనాలను రూపొందించి, అభివృద్ధి చేయడంలో ఈకేంద్రం సలహాలిస్తుంది. జాతీయాభివృద్ధికృషికి తోడ్పడేందుకు సామూహిక ప్రచారరంగంలో పరిశోధనా కార్యక్రమాలను తయారు చేయడంలో ఈ కేంద్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకూ, విశ్వవిద్యాలయాలకూ లేదా ప్రైవేటు ప్రచార సంస్థలకూ సహాయపడుతుంది.

ఆరు వారాల సర్వే

భారతదేశంలో అభివృద్ధి కృషికి ప్రజల అండదండలు చేకూరేటట్లు సామూహిక ప్రచార సాధనాలను వినియోగించుకునే పద్ధతులనుగురించి జరిపిన సర్వే ప్రాతిపదికపై ఈ నివేదిక రూపొందించబడింది. ప్రచార రంగములో అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన నిపుణులబృందం ఫోర్డుఫౌండేషనుల సంస్థ పనుపున, కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ ఉద్యోగుల సహకారంతో ఈ యేడాది జనవరి, ఫిబ్రవరి నెలలలో సర్వే జరిపింది. స్టాన్‌ఫర్డు విశ్వవిద్యాలయంలో ప్రచార పరిశోధనాసంస్థ డైరెక్టరు డా॥ విల్బర్ ష్రామ్ ఈ బృందానికి నాయకులు. ఈ బృందంలో యితర సభ్యుల పేర్లివి: శ్రీ లాయర్ సోమర్ లాల్, శ్రీ రాబర్టు, బి. హడ్సన్, డా॥ సి. కార్పెంటర్, డా॥ ఆర్. ఫైర్ రెట్టనర్.

రాష్ట్ర స్థాయిలోనూ, స్థానిక స్థాయిలోనూ సమాచారశాఖలకృషిని యితోధికం చేసేందుకూ, న్యూస్ ప్రింటు కొరతను నివారించేందుకూ త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఈ బృందం సూచించింది. జాతీయాభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి రేడియో సౌకర్యాన్ని యింకా మెచ్చుగా ఉపయోగించుకోవాలనీ, గ్రామీణ వార్తాపత్రికలూ, గోడ పత్రికల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలనీ, డాక్యుమెంటరీ చిత్రాలూ, ప్రబోధాత్మక చిత్రాల నిర్మాణంలో యిప్పుడుగల శిక్షణ సౌకర్యాలను యింకా హెచ్చుగా వినియోగించుకోవాలనీకూడా ఈ బృందం సిఫార్సు చేసింది.

భారతీయ సంగీతాన్ని, యితర సాంస్కృతిక కార్యక్రమాలనూ ప్రసారం చేయడంలో ఆలిండియా మహత్తరకృషి జరిపిందని ఈ బృందం ఘనంగా ప్రశంసించింది. మారుమూల గ్రామాలకుకూడా రేడియో శ్రవణ సౌకర్యాన్ని విస్తృతం చేయాలనీ, కొన్ని నిర్ణీత జిల్లాలలో ఆకాశవాణి ఆధ్వర్యంక్రింద నిర్వహించబడేస్థానిక రేడియో కేంద్రాల నేర్పాటుచేయాలనీ ఈ బృందం సిఫార్సు చేసింది.

పత్రికారచనలో శిక్షణనిచ్చే సంస్థలను యింకా ఎక్కువకా నెలకొల్పాలనీ, వాటిలో ఉన్నతశిక్షణ గరపడానికీ, ప్రచార రంగంలో పరిశోధనలు జరపడానికీ ఏర్పాట్లు కుదుర్చాలనీ యీ బృందం సూచించింది.

జాతీయాభ్యుదయ కృషిలో పత్రికలు నిర్వర్తించవలసిన బాధ్యతలూ, ఎదుర్కొనే సమస్యలను గురించి యీ సంస్థలలో పరిశీలన జరగాలనీ, కొత్తగా అక్షరాస్యులయినవారికి వార్తలు వ్రాసేతీరును గురించి ప్రయోగాలు జరగాలని యీ బృందం సిఫార్సు చేసింది.

ప్రచారశాఖలలో పనిచేసే సిబ్బందికి తర్ఫీదునిచ్చేందుకు యీ కేంద్రము స్వల్పకాలిక శిక్షణ తరగతులను గానీ, లేదా గోష్ఠులను గానీ నిర్వహించాలి.

సిబ్బంది శిక్షణ

ప్రభుత్వ ప్రచార శాఖలలో ఉన్న తోద్యోగాలు నిర్వహించే ప్రజ్ఞావంతులయిన ఉద్యోగులకు ఉన్నత స్థాయి శిక్షణ తరగతులు యేర్పాటు చేయబడాలని యీ బృందం సిఫార్సు చేసింది.

అనుభవంలో ఎదుర్కోవలసి వచ్చే సమస్యలను గురించి శిక్షణకాలములో యీ కేంద్రం తగుశ్రద్ధ వహించాలని యీ నివేదికలో సిఫార్సుచేయబడింది. సైద్ధాంతిక బోధన జరుగుతున్నప్పుడు దేశపరిస్థితిని దృష్టిలో వుంచుకోవాలని యీ బృందం సూచించింది.

ఇప్పుడుసిఫార్సుచేయబడిన సామూహిక ప్రచార కేంద్రంలో ప్రచార రంగ పరిశోధనలు సాగించేందుకు సిబ్బందిని నియమించాలనీ, విశ్వవిద్యాలయాలూ, యితర సంస్థలూ కూడా యీ రంగంలో పరిశోధనలు సాగించేటట్లు వాటిని ప్రోత్సహించాలనీ యీ బృందం సిఫార్సు చేసింది.

సమాచార శాఖాధికారులూ, అధ్యాపకులూ, విద్యార్థులూ, పరిశోధకులూ, ప్రణాళికా రచయితల ప్రయోజనార్థం సామూహిక ప్రచార రంగాన్ని గురించిన సమాచార గ్రంథాలతో ఒక రిఫరెన్సు లైబ్రరిని యీ కేంద్రం ఏర్పాటు చేయాలని సిఫార్సు చేయబడింది.

సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు భారత ప్రచారరంగం సమస్యలలో ఆసక్తిగల ఏ విదేశ విశ్వ విద్యాలయములోనో లేదా ప్రచారసంస్థలోనో తగుఏర్పాట్లు తక్షణము చేసుకోవాలనీ యీ బృందం సిఫార్సు చేసింది.

ప్రచార సాధనాల అభివృద్ధి సమితి

ప్రణాళికా సంఘం, వివిధ మంత్రిత్వశాఖలూ, ప్రయివేటు ప్రచార సంస్థలూ, అంతర్విశ్వ విద్యాలయ బోర్డు, భారత అభివృద్ధి కృషిలో పాల్గొంటున్న యితర సంస్థలూ- వీటి ప్రతినిధులలో దేశంలో సామూహిక ప్రచార సాధనాల అభివృద్ధి సమితిని యేర్పాటుచేయాలని కూడా ఈ పరిశీలక బృందం సూచించింది.

ఇండియా పాకిస్తాన్లకు జాన్ మెక్లాయ్ మధ్యవర్తిత్వం

అమెరికా సూచించినట్లు "న్యూస్‌వీక్" వెల్లడి

న్యూయార్కు, జులై 15

ప్రముఖ మధ్యవర్తిత్వ నిపుణుడు, బ్యాంకరునగు జాన్ జె. మెక్లాయిని ఇండియా-పాకిస్తాన్ల మధ్య విభేదాల పరిష్కారసాధనకు మధ్యవర్తిగా పంపడానికి అమెరికా సూచించినట్లు "న్యూస్‌వీక్" మ్యాగజైను నేడు వెల్లడించింది.

మెక్లాయిలాయర్ కూడా, ఆయన మధ్యవర్తిత్వం కాశ్మీరు సమస్యకు కూడా వర్తిస్తుంది.

మధ్యవర్తిత్వకృషికి ఇండియా సమ్మతించిందిగాని పాకిస్తాన్ ఒప్పుకోలేదు.

ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ

తిలక్ రోడ్: హైద్రాబాద్

ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమివారు ప్రఖ్యాత కళా నిపుణులు లేక ఇండియాలోని సంస్థలో ఉన్నత శిక్షణ లేక చిత్రలేఖన విద్యనభ్యసించుటకు యోగ్యులైన కళాకారులు/ఆర్టు విద్యార్థులకు 10 మాసముల వరకు వుండబడే విధంగా నెలకు రు. 200/- ప్రకారం రెండు స్కాలర్‌షిప్పులు యిచ్చుటకు ప్రతిపాదించనైనది. కృషికరమైన అభివృద్ధివుండే యెడల యీ స్కాలర్‌షిప్పు మరో సంవత్సరమునకు పొడిగించబడును.

దిగువ యోగ్యతల పూర్తిచేసే వ్యక్తులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి:-

1. అభ్యర్థులు: 1-7-1963న 25 సం॥ లోపు వయస్సు కలిగి యుండవలెను.
2. అభ్యర్థి ఏదయిన గవర్నమెంట్ ఆర్టు స్కూల్ లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించబడిన పాఠశాల లేక సెల్ఫ్ కమిటీచే పరిశీలించబడు సమానమైన ఇతర విద్యాయోగ్యతలు గలిగి చిత్ర లేఖనము, శిల్ప విద్యలో డిప్లొమాపొంది యుండవలెను.
3. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ నివాసులై వుండవలెను.

నిర్ణీత దరఖాస్తులను అకాడమీనుండి దరఖాస్తుద్వారా (స్టాంపులు గల స్వంత అడ్రసు కవరుతో) గౌరవ కార్యదర్శికి 5-8-1963 లోపు పంపి పొందవచ్చును. ఇంటర్‌వ్యూకు పిలుపబడే అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపై హాజరు కావలెను.

---

3 వ సంయుక్త వారం

ఫిలిమ్ భారతీస్

* నర్తకి *

దర్శకత్వం: నితిన్ బోస్. సంగీతం: దత్.

తా: సునీల్ దత్, నంద, ఓంప్రకాష్, ఆగ, ప్రతిబాల, నానాపాల్సికర్.

జిమ్ ఖాన్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 9-30.

—భారోమల్స్ విడుదల.

---

19 వ సంయుక్త వారం!

అనురూపా వారి: "అనురాగం"

(తెలుగు సాంఘిక చిత్రం)

దర్శకత్వం: రామినీడు. సంగీతం: పెండ్యాల.

తా: భానుమతి, జి. వరలక్ష్మి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, గిరిజ చలా.

సాగర్ - హైద్రాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.

ప్యారడైజ్ - సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30.

—వాణి విడుదల.

4వ వారము

నేడు, రేపు

ఉ॥ 10-30 గం॥

ప్రత్యేక ఆటలు:

విజయా వారి:

పాతాళ భైరవి

(తెలుగు)

అంజలి

సికింద్రాబాద్

---

16 వ వారం

బసంత్ హైదరాబాద్ సెలక్ట్ బోలారం

లవకుశ

సముద్ర కలరీ నాగ

సి.పుల్లయ్య, సి.యస్.రావు, పి.శంకరరెడ్డి...

ప్రతిరోజు 3 ఆటలు 2 గం. 6 గం. 9.45 గం

2 రోజులు మాత్రమే

నటరాజ్ - సికింద్రాబాద్

ప్రతిరోజు మ్యాట్నీలో

---

22 వ వారం!

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్

(కలర్)

ప్రభాత్ - హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

---

6 వ సంయుక్త వారం

మను పిక్చర్స్:

కొడుకులు కోడళ్ళు

రాహత్ రీగల్

6-00, 9-30. 6-30, 9-30

అంజలి

ఆటలు, 2-30, 6-00, 9-30

—సదయక

10వ వారం!

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపారేఖ్, మహమూద్, సుభాషిణి, టంపకాష్.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్ - హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

— ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

నిర్బంధ డిపాజిట్లు

1963 ఆగస్టు 1వ తేదీనుండి ఈ క్రింది బ్యాంకుల శాఖలలో కూడా డిపాజిట్లను అంగీకరిస్తారు:

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పంజాబ్ నేషనల్ బ్యాంక్
యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్
బ్యాంక్ ఆఫ్ బరోడా
బ్యాంక్ ఆఫ్ ఇండియా
దేవ్‌కరన్ నాన్జీ బ్యాంకింగ్ కంపెనీ
యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యజమానులకు గమనిక

1963 జూలై నెలలో యజమానులు తమ ఉద్యోగుల జీతాలనుండి వసూలు చేసిన డిపాజిట్ మొత్తాలను డిపాజిట్ ఆఫీసులలో చెల్లించవలసిన గడువు 14 రోజుల నుండి 45 రోజులకు పెంచబడింది.

యజమానులు ఈ గడువు పూర్తి అయేలోపుగా ఏ హెడ్ పోస్టాఫీసులో గాని, డిపార్టుమెంటుకు చెందిన సబ్-పోస్టాఫీసులో కాని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు, వాటి సబ్సిడియరీ బ్యాంకులు, పైన ఇవ్వబడిన ఉద్యోగుల బ్యాంకుల శాఖలలోగాని ఎకౌంట్లను తెరవడానికి ఏర్పాటు చేయవచ్చును.

తమ ఎకౌంట్లను ప్రారంభించవలసినదిగా ఉద్యోగులవద్ద నుండి దరఖాస్తులను తీసుకోవలసిన అవసరం ఇటుపైన లేదు. యజమానులుచేసిన దరఖాస్తు ఆధారముగా ఉద్యోగుల పేర ఎకౌంట్లను ప్రారంభించవచ్చును.

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ చట్టం, 1952 క్రింద మినహాయింపబడిన కర్మాగారాలు, ఇతర సంస్థల విషయములో తమ ఉద్యోగుల నిర్బంధ డిపాజిట్లకు సంబంధించిన ఎకౌంట్లను నడపడాన్ని ఆ సంస్థల ఇష్టానికి వదలి వేయబడింది. ఆ విధముగా నడిపే పక్షములో ఆ కర్మాగారాలు, సంస్థలు తమ ఉద్యోగుల వద్దనుండి ప్రతినెలా వసూలుచేసిన సొమ్మును ఒకే మొత్తముగా డిపాజిట్ చేయడానికి వీలుగా, అనుమతింపబడిన డిపాజిట్ ఆఫీసులో తమ పేర ఒకే ఒక ఎకౌంటును ప్రారంభిస్తాయి.

భారతప్రభుత్వము
ఆర్థికమంత్రిత్వశాఖ

DA 63/142

తారాపూర్‌వాలా ఆస్తిపాస్తుల జాబితా కోర్టుకు సమర్పణ

హైదరాబాదు, జులై 16

నగర 6 వ మేజిస్ట్రేటు కోర్టులో, నిజాం ఆర్థిక సలహాదారు ఖాన్ బహదూర్ సి. బి. తారాపూర్‌వాలా తన ఆస్తిపాస్తుల వివరాలను, వివిధ కంపెనీలలో ఉన్న వాటాల విలువకు సంబంధించిన జాబితాను నిన్న అందజేశారు. ఆంధ్రా హైకోర్టు ఇంగ్లీషు వార పత్రిక సంపాదకుడు శ్రీ వైద్యుల గమణరావుపై పెట్టిన పరువు నష్టం కేసులో శ్రీ తారాపూరువాలాను తిరిగి క్రాస్ పరీక్ష చేయటం జరిగింది.

8వ సంయుక్త వారం!

శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనివారి

ఆప్తమిత్రులు

2 రోజులు మాత్రమే

కమల్ అలంకార్

ఆటలు. 6-30, 9-30.

—ఈస్టిండియా విడుదల.

8 వ సంయుక్త వారం!

చిత్రకళా సమర్పించు:

కానిస్టేబుల్ కూతురు

(తెలుగు)

తా: కృష్ణకుమారి, జగ్గయ్య, కాంతారావు, బాలసరస్వతి, గుమ్మడి, రమణారెడ్డి.

దర్శకత్వం: తాపీచాణక్య.

దీపక్ రాజేశ్వర్

హైదరాబాద్ సికిందరాబాద్

2-30, 6-00, 9-30. 6-00, 9-30.

మరియు రామా- వరంగల్.

—చిత్రలోక్ విడుదల

ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసు: ఇద్దరుసాక్షుల విచారణ

హైదరాబాదు, జులై 16

నగర 6 వ మేజిస్ట్రేట్ శ్రీ ఎ. రామనారాయణరెడ్డి కోర్టులో ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసు సందర్భంలో నిన్న ఇద్దరు సాక్షులు విచారించబడ్డారు. ఈ కేసులో ఫ్లాష్ పబ్లికేషన్స్‌కు చెందిన 10 వకరపత్రాన్ని ముద్రించి ప్రచురించిన ప్లాష్ ఎడిటర్ శ్రీ ఇ.వి. పద్మనాభన్ పైన, స్పీడ్సు ఆర్టు ప్రింటర్ శ్రీ అహ్మద్ మొహియుద్దీన్, సుదర్శన్ ప్రింటింగ్ ప్రెస్ మేనేజరు శ్రీ వెంకటయ్యలపై భారతదేశ రక్షణ చట్టం క్రింద చార్జి షీటు దాఖలు చేయబడ్డాయి.

కేసులో సాక్షిగా పేర్కొనబడ్డ నాగేశ్వరరావు అనే ఒక కంపోజిటర్ తానొక పీస్ రేట్ వర్కరునని తానే ప్లాష్‌కు చెందిన 10 వకరపత్రాన్ని కంపోజ్ చేశానని అదిసుదర్శన్ ప్రెస్‌లో అచ్చు వేయబడినదని యీ రెండు పనులు పూర్తి చేయడానికి 3 రోజులు పట్టిందని, కంపోజ్ చేయడానికే 2 రోజులు తీసుకొన్నదని చెప్పాడు. కంపోజ్ చేసినందుకు రూ॥ 11 లను శ్రీ పద్మనాభన్ నుంచి తాను తీసుకొన్నానని దానికి రసీదు ఇవ్వలేదని నాగేశ్వరరావు తెలిపాడు. ప్రూఫ్ పరీక్షలో తాను యే ఒక ప్రింటింగ్ ప్రెస్‌తోను సంబంధం పెట్టుకొనివుండలేదని ఆతడన్నాడు. వెంకటయ్య, ఒక మెషిన్ మెన్ ఆ ప్రెస్‌లో రోజూ పనిచేసేవారని ప్రెస్‌లో పనివున్న సమయంలో యితర కంపోజిటర్లను వారు పిలవటం కద్దు అని సాక్షి చెప్పాడు. మరో ప్రశ్నకు ఆతడు తెలిపిన జవాబులో ప్లాష్ ప్రచురణ సైజు గల 300 లైనులను రోజుకు కంపోజు చేయగలనని దీనిని రాష్ట్ర ప్లాష్‌కు చెందిన 10 వకరపత్రాన్ని కంపోజ్ చేయుటకు తనకు 2 రోజులు పట్టిందని పేర్కొన్నాడు.

తెలుగు మేటర్ ను తాను కంపోజ్ చేసినట్లు [కంపోజిటర్] నాగేశ్వరరావు అంగీకరించాడు. బైరాం అనే పేరు గల మరొకంపోజిటరు సుదర్శన్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్నాడన్న వాదాన్ని కూడ ఆతడు ఆమోదించాడు. వెంకటయ్య లోగడ ఉద్యోగమిచ్చిన యజమాని అన్న కారణంగా తాను తప్పుడు సాక్ష్యమివ్వడానికి కోర్టుకు వచ్చినట్లు పేర్కొన్న విషయాన్ని సాక్షి నాగేశ్వరరావు కాదన్నాడు. తర్వాత మరో సాక్షి సత్యనారాయణ సాక్ష్యం చెబుతూ తాను కేసులో నిందితుడుగా పేర్కొనబడ్డ వెంకటయ్య గత 10, 12 ఏండ్లుగా తెలుసునన్నాడు. గత ఏప్రిల్ 1, 2 తేదీలలో అతని ప్రెస్సుకు వెళ్లావని అపమయంలో ఆతడు ప్రెస్సులోతనకు కనపడలేదని సాక్షి తెలియచేశాడు. ప్రెస్సులో ఒక పెండ్లిపుస్తకాన్ను తాను తీసుకొన్నానన్నాడు. తర్వాత ఆతడిని క్రాస్ పరీక్ష చేయటం జరిగింది. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి. రామచంద్రరావు ప్రాసిక్యూషన్ తరపున డిఫెన్సు న్యాయవాదులుగా శ్రీయుతులు ప్రేంకుమార్ సైగాల్, జి. పి. శర్మ శకంరావు విలోల్కర్ నిందితుల తరపున కోర్టుకు హాజరైనారు.

రవీంద్రభారతిలో గాంధీ మెడికల్ కాలేజి అధ్యాపకులు, విద్యార్థులు కలిసి రక్షణ నిధి నిమిత్తము "సిద్ధార్థుని పరిత్యాగం" అను నాటకాన్ని వైస్ ప్రిన్సిపాల్ డా॥ ఎన్. ఆర్. వి. స్వామి దర్శకత్వాన ప్రదర్శించినప్పటి చిత్రం మరొకటి.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం 14 వ వార్షికోత్సవాన్ని రాష్ట్రీయ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి 14 వ తేదీన విజయవాడలో ప్రారంభించినప్పటి చిత్రం. సమావేశానికి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ అధ్యక్షత వహించారు.

సిలోన్‌లో విస్తృతంగా వరి సేద్యం

ఎరువులు, క్రిమిసంహారకాల దిగుమతికి పథకం

కొలంబో, జులై 16

ఎరువుల దిగుమతి మరియు పంపకానికై సిలోన్ ప్రభుత్వం ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయబోతున్నది.

సిలోన్ ప్రభుత్వం వరి వ్యవసాయానికి అధిక ప్రోత్సాహం ఇవ్వదలుస్తున్నది. ఇందువల్ల ఎరువుల కాడకం 65 వేల టన్నులనుండి 80 వేల టన్నులకు పెరిగే అవకాశం కలదు. ఎరువుల పంపకంపై రైతులకు సిలోన్ ప్రభుత్వం గత సంవత్సరం 7.2 మిలియన్ రూపాయల సబ్సిడి ఇచ్చింది. ఇప్పుడు ఈ సబ్సిడి 9.5 మిలియన్ రూపాయలకు పెరుగగలదు. సిలోన్ ఆహార వ్యవసాయ మంత్రి ఫెలిక్సు డియాస్ బండారు నాయకే రసాయనిక ఎరువులతోపాటు క్రిమి సంహారకాలను గూడా దిగుమతిచేసి రైతులకు ప్రభుత్వం ఇవ్వగలదని తెలిపారు.

జంజిబార్, జులై 16

జంజిబార్‌లో క్రితం వారం జరిగిన ఎన్నికలందు జంజిబార్ నేషనలిస్టు పార్టీ జంజిబార్ పెంబ పీపుల్స్ మండలి సంకీర్ణ ప్రభుత్వం గెలిచింది.

జంజిబార్ శాసనసభ 31 స్థానాలలో ఇప్పటివరకు వెల్లడిఅయిన ఫలితాలలో 16 స్థానాల ఈసుకీర్ణమంత్రి మండలి గెల్చుకోగలిగింది.

మాస్కో నగరంలో గాలి పరిశుభ్రత

మాస్కో, జులై 16

మాస్కోనగర సోవియట్ అధ్యక్షుడు వలాదిమిర్ ప్రొమిస్లోవ్ "ప్రవ్‌దా"లో ఒక వ్యాసం వ్రాస్తూ మాస్కో నగరంలో గాలి పరిశుభ్రత మవుతున్నదని తెలియజేశారు.

ఫ్యాక్టరీలు, మిల్లులూ పొగలు వదలడంలేదు. బొగ్గుకూ, నూనెకూ బదులు విద్యుచ్ఛక్తి గ్యాస్ ఉపయోగించ బడుతున్నాయి.

మాస్కోలో తలఒక్కంటికి రోజుకు 500 లిట్టర్లనీరు సప్లయి చేయబడుతూంది.

పెట్టునడి దారి ప్రపంచములో ఏ రాజధానీ నగరములోనూ యింత యెక్కువగా నీటిసప్లయిలేదు.

సప్తవర్ష ప్రణాళికలోని (1959-65 తొలినాలుగేళ్ళలోనూ మాస్కోలో సుమారు 500000 కుటుంబాలకు గృహాలు నిర్మించబడ్డాయి అని వార్తాసారాయన.

అత్యవసర పరిస్థితిలో నియమితమైన టీచర్ల సర్వీసులు క్రమబద్ధం చేయాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 16

అత్యవసర పరిస్థితి దృష్ట్యా నియమింపబడిన ఉపాధ్యాయుల కాల పరిమితిని పదేళ్ళవరకు పెంచబడిన కారణంగా వారి సర్వీసులను క్రమబద్ధం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ప్రభుత్వానికి తెలియజేసినది.

ప్రభుత్వం తన అజ్ఞాయిలోనికి తీసుకున్న కళాశాలల, పాఠశాలలోని సిబ్బంది సర్వీసు వివరములను రూపొందించాలని ఆ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జూనియర్లను ప్రమోటు చేయ సంఘం ఉపాధ్యాయులు పెట్టుకున్న అప్పీళ్లను పరిశీలించాలని కూడా విజ్ఞప్తి చేసింది.

మిన్నంటుతున్న ధరల దృష్ట్యా నెల ఒక్కంటికి పదిరూపాయల అడహాక్ సహాయం మంజూరు చేయాలని కూడా ఈ సంఘం అభ్యర్థించినది.

యుద్ధనేరస్తునికి పశ్చిమజర్మనీలో గౌరవం

బాన్, జులై 16

నాజీ యుద్ధనేరస్తుడు, పెద్ద పారిశ్రామిక వేత్తఅయిన పెడిరిక్ ఫ్లిక్‌కు పశ్చిమజర్మనీలో పెద్ద బహుమానులలో ఒకటయిన గ్రాండ్ క్రాస్ యివ్వబడింది. ఈయన ఒకప్పుడు హిట్లరుకు ద్వితీయ ప్రపంచ యుద్ధం ప్రారంభించడానికి చాలా తోడ్పడ్డాడు.

1947లో ఒక అమెరికన్ సైనిక న్యాయస్థానం ఇతని యుద్ధనేరాలకు 7 సంవత్సరాల కారాగారశిక్ష విధించింది. కాని అతను 18 మాసాలలో విడుదలయ్యాడు. 1952 అతనికి ఆస్తులన్నీ మళ్ళీఅప్పగించాయి. ఇప్పుడితను ఫ్లిక్ కన్‌సర్న్ అనే పెద్దగని పరిశ్రమకు అధిపతి; ఆయుధాల ఉత్పత్తి కూడా ప్రారంభించాడు. బహుశా ఇందువల్లే కాబోలు పశ్చిమజర్మన్ ప్రభుత్వము అతనికి గౌరవం చేసింది.

వెనుకబడ్డ తరగతుల వారి సంస్థకు ప్రింటింగ్ ప్రెస్

ఖరీదు చేయుటకు ఉన్నతాధికార బోర్డు నిర్ణయం

హైదరాబాదు, జులై 16

ఆంధ్రప్రదేశ్ వెనుకబడ్డ తరగతుల ఆర్థిక సంక్షేమ సంఘ ఉన్నతాధికార బోర్డు సంఘ కార్యాలయంలో మొన్న సమావేశమై ఒక ప్రింటింగ్ ప్రెస్సును ఖరీదు చేయుటకు నిశ్చయించారు. రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య కూడ సమావేశానికి హాజరైనారు. సంఘం ఆధ్వర్యాన నడుపబడుచున్న టైలరింగ్ సెంటర్ నిర్వహణపట్ల సమావేశ సభ్యులు సంతృప్తిని వెల్లడించారు. ఈ కేంద్రంలో 50 కుట్టుయంత్రాలు ఉన్నవి. సంస్థకు సంబంధించిన సాంకేతిక విషయాలను గమనించుటకు, యంత్రపరికరాలు మెరవలైనవి ఖరీదు చేయుటకు ఈ క్రింది వారితో ఒక ఉపసంఘాన్ని బోర్డు యేర్పాటు చేసింది.

ఉపసంఘంలో సభ్యులుగా నియమితులైన సభ్యుల పేర్లివి: ఉపసంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు బొజ్జం నర్సిములు, కె. వి. కేశవులు, పరిశ్రమలశాఖదారు, జాయింట్ డైరెక్టర్ శ్రీయుతులు పి. ముత్యంకృష్ణ నాయుడు, ధర్మారెడ్డి, శ్రీ ఇ. సత్యనారాయణ.

ఉన్నిమగ్గాలకు పెట్టుబడి అవసరం

వరంగల్‌లో జోస్యోద్ధరణ ప్రకటన

వరంగల్, జులై 16

చేనేతమగ్గాలకు మళ్లీ ఉన్నిమగ్గాలకు ప్రత్యేకం పెట్టుబడి అవసరమని, యిందుకు కావలసిన ధనాన్ని అమలు పరచేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని జోస్యోద్ధరణ డైరెక్టర్ శ్రీ [illegible] తెలిపారు.

వరంగల్ ఉన్నిపరిశ్రమల సహకార సంఘం నూతనముగా నిర్మించుకున్న సంఘ కార్యాలయం ప్రధానాధిపత్యస్థాయిలో శ్రీ [illegible] పారితోషికోత్సవం జరిపారు.

ఈ ఉత్సవానికి శ్రీ దుగ్గా పాండురంగం దుర్గయ్య హాజరయినారు. సంఘ అధ్యక్షుడు శ్రీ మడల లక్ష్మయ్య స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి స్వాగత ఏర్పాట్లకు 5 వేలు మంజూరు చేయాలి

నిజామాబాదు పరిషత్తు విజ్ఞప్తి

నిజామాబాదు, జులై 16

నిజామాబాదు జిల్లా పరిషత్తు మూడవ స్థాయి సంఘం కలెక్టర్ శ్రీ నటరాజన్ అధ్యక్షతన గత వారం సమావేశమై, కామారెడ్డిలో మహిళా సమాజమందిరంకోసం శిక్షణ తరగతులను నిర్వహించాలని నిర్ణయించుకుంది.

పంచాయతీ సమితులలో కుట్టు కేంద్రాలను ప్రారంభించవలసినదిగా ఈ సంఘం సమితులన్నింటికీ విజ్ఞప్తి చేసింది.

వంటచేయడం, ఆహారాన్ని నిల్వ ఉంచుకోవడం వంటి పనులలో ప్రత్యక్ష శిక్షణ గరపే నిమిత్తం ముఖ్య సేవికులకు 50 రూపాయలు మంజూరు చేయవలసినదిగా పంచాయతీ సమితులన్నింటికీ ఈ స్థాయి సంఘం విజ్ఞప్తి చేసింది.

నిజామాబాదులోని శిశు గృహంలోని విద్యార్థులందరినీ వైద్య పరీక్ష చేసే కార్యక్రమాన్ని నిజామాబాదు రోటరీ క్లబ్ చేపట్టాలని ఈ సంఘం విజ్ఞప్తి చేసింది.

జిల్లా పరిషత్తు ఐదవ స్థాయి సంఘం జులై 9 వ తేదీన కలెక్టరు అధ్యక్షతన సమావేశమైంది.

మద్నూరు పంచాయతీ సమితికి 1963-64 సంవత్సరానికి స్థాయి సంఘం బడ్జెటు మంజూరు చేసింది.

నిజామాబాదుకు రాష్ట్రపతి వస్తున్న సందర్భాన తగు ఏర్పాటు చేయడానికిగాను బదువేల రూపాయలు మంజూరు చేయవలసినదిగా స్థాయి సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

విద్యాబోధనకు 34 మంది రిటైర్డు టీచర్ల ఎంపిక

న్యూఢిల్లీ, జులై 16

రిటైర్డు ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలన్న పథకంక్రింద యూనివర్సిటీ గ్రాంట్సుకమీషన్ వర్తమాన సంవత్సరానికి 34 మంది టీచర్లను ఎంపిక చేసింది.

ఎంపికైన ఉపాధ్యాయులకు ఏటా 4 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వబడుతుంది. ఏటా మరో వెయ్యి రూపాయల కంటిన్‌జెంట్ గ్రాంటు కూడా ఇస్తారు. శిక్షణ పరిశోధనలో వారి సేవలను వినియోగించుకోడానికి విశ్వవిద్యాలయాలకు, కాలేజీలకు సహకరించడమే ఈ పథకం ఉద్దేశ్యం.

దక్షిణాఫ్రికాపై భారత ప్రభుత్వ చర్య

టాంగనీకా ప్రభుత్వపక్షం హర్షం

న్యూఢిల్లీ, జులై 16

టాంగనీకాలో అధికార పక్షమైన టాంగనీకన్, ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతి వివక్ష విధానాన్ని నిరసిస్తూ భారత ప్రభుత్వం దక్షిణాఫ్రికాపై తీసుకొన్న చర్యపట్ల హర్షం ప్రకటించింది. పార్టీ డిప్యూటీ సెక్రటరీ జనరల్ శ్రీ కిసెంగో జులై 13వ తేదీన రేడియోలో చేసిన ఒక ప్రకటనలో భారత ప్రభుత్వం తీసుకొన్న చర్యలు "అత్యుత్తమమైన" విగా అభివర్ణించాడు. "భారతదేశం సరిగ్గా ఏ చెయ్యాలో అది చేసింది. ఇతర దేశాలు కూడా ఈ మార్గం అవలంబిస్తాయని నేను ఆశిస్తున్నాను" అని కూడా ఆయన అన్నారు.

దరెస్సలామ్ నుంచి ఇక్కడికి వెలువడే "సండే న్యూస్" అనే వార్తాపత్రిక జులై 14 వ తేదీ సంచికలో భారతదేశం తీసుకొన్న చర్యలకు సంబంధించిన వార్త ఏడు కాలముల పతాకశీర్షికతో అత్యంత ప్రముఖంగా ప్రకటించింది. "దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతి వివక్ష విధానముపట్ల నిరసనగా ఇండియా దక్షిణాఫ్రికాతో సర్వసంబంధాలు తెగతెంపులు" అన్న శీర్షిక క్రింద ఈ వార్త ప్రకటించింది.

పోర్చుగల్ -దక్షిణ ఆఫ్రికాలపై భద్రతా మండలికి ఫిర్యాదు

ఈనెల 24 న భద్రతా మండలి సమావేశం

న్యూయార్కు, జులై 16

పోర్చుగల్ వలస విధానం దక్షిణ ఆఫ్రికా జాతి వివక్షణపై ఆఫ్రికా రాజ్యాలుచేసిన ఫిర్యాదుల పరిశీలనకు ఈనెల 22 వ తేదీన భద్రతా మండలి సమావేశమవుతుందని మండలి ప్రస్తుత అధ్యక్షుడుఎంబెన్‌హిమా(మొరాక్కో) తెలిపాడు.

భద్రతా మండలి తొలుత పోర్చుగల్‌పై వచ్చిన ఫిర్యాదును పరిశీలిస్తుంది. ట్యూనీషియా, లైబీరియా, సీరాలోనే విదేశాంగ మంత్రులు భద్రతా మండలి ముందు తమ వాదాన్ని వినిపిస్తారు.

ప్రకటన

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన జాడేపల్లి గ్రామ నివాసి సయ్యద్ అబ్దుల్ ఖాదర్ పాషా కు భార్య సర్దార్ బేగంకు చెందిన పాత నెం. 1036, 1040, 1041 (కొత్త నెం. 9-81, 9-82, 9-84) లు గల ఇండ్లను ఖరీదుచేయుటకు అంగీకరించియానాయిచ్చినాను. గనుక సదరు యిండ్ల మీద ఎవరకుగాని ఏ విధమైన రిజిస్ట్రీ లేక వదితర హక్కు కలిగియుండిన యెడల ఈ ప్రకటన వెలువడిన పది రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు లిఖిత పూర్వకముగా వారివద్దగల దస్తావేజులతోసహా తెలుపవలెను. లేని యెడల గడువు దాటిన పిమ్మట తదుపరివచ్చు ఎట్టి ఆటంకములు పాటింపక సదరు యిండ్లను రిజిష్టరు చేయుంకొనబడును.

తేజ్‌జి గాంగ్‌జి

C/o రత్తిలాల్ యమ్‌షా

జడ్చర్ల.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ డివిజన్

టెండర్ నోటీసు

1963-64 ఆర్థికసంవత్సరమునకు దిగువ వస్తువుల సప్లయికి విడిగా సీల్డు కొటేషనులు కోరబడుచున్నవి:-

(1) గడ్డి చీపుర్లు నగానిక 3 పాళ్లు మరియు ప్రతిదాని పొడవు 8 1/2 అడుగుల నుండి 4 అడుగుల వరకు గుండవలెను కావలసిన వాటి అంచనా సంఖ్య: 4000 నుండి 5000.

(2) కొబ్బరిఆకు యీ నెలతో పంకాలలో పొడవుపాటి కట్ట గలిగిన చీపుర్లు 2 అడుగుల పొడవు 2 అడుగుల వెడల్పు మరియు వెడుకట్టలు 6 అడుగుల పొడవు 1" మందం కావలసిన వాటి అంచనా సంఖ్య: 1000-2000.

(3) టేట్ బుట్టలు 22" చుట్టుకొలత.

నిబంధనలు, వివరములను అడిషనల్ మెడికల్ ఆఫీసర్ ఆరోగ్యశాఖ మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ సికింద్రాబాదు డివిజన్ వారి కార్యాలయంలో చూడవచ్చును.

కొటేషనులను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ అడిషనల్ ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో 23-7-1963 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు అందజేసువలెను.

(సం) ఎమ్. ధర్మరాజ్ మాథూర్

అడిషనల్ కమిషనర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

తేది: 15-7-63

దిగువ నమోదాహరించిన పనులకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిష్టరయిన కంట్రాక్టర్ల నుండి దిగువ సంతకం చేసిన కమిషనర్‌కు అడ్రసుచేసి వారి కార్యాలయమునకు 23-7-1963 సా॥ 3-0 గం॥ లోపున అందునట్లు పంపవలెను. టెండర్లు అదేరోజు సా॥ 4-30 గం॥ తెరువబడును.

టెండరు పరిశుభ్రంగా అర్థమయ్యేటట్లు వ్రాయవలెను. తక్కువ టెండరు అంగీకరించుటకు మున్సిపల్ కమిషనర్ బద్ధుడై వుండడు. టెండర్ షెడ్యూళ్ళను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టోరుశాఖ నుండి పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	పైకం	ధరావతు పైకం 2½%	పూర్తి చేయవలసిన గడువు
1.	ఖైరతాబాద్‌లో పావిలియన్ నిర్మాణం:	49,800/-	1,245/-	6 నెలలు

(సం.) ఎమ్. దాఖల్ మొహియుద్దీన్

చీఫ్ ఇంజనీర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

కంటి పరీక్ష మరియు మంచి అద్దములకు



మా సర్వీసుల పొంది తృప్తిచెందండి:

నిపుణులచే పరీక్ష జరుపబడును.

హార్డీ & కంపెని

124 మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్ ఫోన్: 73116.

6 వ సంయుక్త వారం

గోల్డెన్ ఫిలిమ్స్ టానీవాకర్ సమర్పించు:

కౌన్ అప్నా కౌన్ పరాయ

దర్శకత్వం: నిరంజన్. సంగీతం: రవి. లిరిక్స్: షకీల్ బదయుని.

రచన: ముస్తాక్ జలీలి (హైదరాబాద్)

తా: షహీదా రెహమాన్, జానీవాకర్, విష్ణుకుమార్, నిరూపరాయ్, పద్మి, సాగర్ సింగ్.

లిబర్టీ ప్రకాష్ మనోహర్

హైదరాబాద్ హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 9-30 గం॥

మరియు రీగల్- (వరంగల్)

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

19-7-63 (శుక్రవారం) ఉ॥ 11-45 గం॥ గొప్ప విడుదల

కుటుంబపు సన్నివేశములతో ప్రేక్షకుల నాకర్షించి ఆనందపరచు చిత్రం

ఎన్. సి. తల్వార్స్:

"ఏక్ దిల్-సౌ అఫ్సానే"

తా: రాజ్‌కపూర్, షకీలా రెహమాన్, లలితాపవార్.

నిర్మాత, దర్శకుడు: ఎన్. సి. తల్వార్. సంగీతం: శంకర్-జైకిషన్.

అశోక్ హైదరాబాద్ కమల్ హైదరాబాద్ సరోజ్ సికింద్రాబాద్

అడ్వాన్సు బుకింగ్: అన్ని థియేటర్లలో ప్రతిరోజు ఉ॥ 11-00 నుండి 1-00 గం. మరియు ఆటల సమయములలో

అన్ని థియేటర్లలో ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-45, 3-00, 6-15, 9-30

—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

19-7-63 శుక్రవారం ఉ॥ 10-30 గం॥ గొప్ప విడుదల

ఇట్టి పరిస్థితిలో, కాలో పన్ని గెంబివేసినా అవాలే పడ్డవారి కాపురం చెయ్యడం గౌరవమా? కృష్ణకుమారి.

వాసవి ఫిలిమ్స్:

అనుబంధాలు

నిర్మాత: కె. వెంకటేశ్వరరావు. దర్శకత్వం: రామకృష్ణ. సంగీతం: ఎమ్. ఎ. శ్రీనివాస్.

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, పద్మనాభం, బేబి పద్మిని.

దీపక్- హైదరాబాద్ & అంజలి- సికింద్రాబాద్

జులై 19 నుండి 21 తేదీ ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 10-30, 2-30, 6-00, 9-30.

శ్రీనివాస్- వరంగల్

—శ్రీ ఫిలిమ్స్ విడుదల.

Edited Printed and published by N. Narothma Reddy M. A. for the Golkonda publication Ltd at Golkonda printing paees Hyderabad A. P